ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 20, మార్చి 2026 16 పేజీలు





2వ పేజీలో...

## సీతారాముల కల్యాణ .. ఆహ్వానం

భద్రాచలం మహోత్సవ వైభవానికి రాష్ట్ర నాయకత్వానికి ఆహ్వానం

వేదఘోషల మధ్య తీర్థ ప్రసాదాలతో సీఎం ఆశీర్వాద స్వీకారం

### సీఎం రేవంత్‌రెడ్డికి రాజపత్ర సమర్పణ



భద్రాచలం, ప్రభాతవార్త
శ్రీ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో అత్యంత ప్రధాన ఘట్టమైన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఈనెల 27న ఘనంగా నిర్వహించనున్న నేపథ్యంలో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని భద్రాచలానికి విచ్చే యవల సిందిగా వేద పండితులు, దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ అర్చకులు భక్తిశ్రద్ధలతో ఆహ్వానించారు. ఈ సందర్భంగా వైదిక సంప్రదా యానికి అనుగుణంగా "రాజపత్రం"ను చదివి వినిపిస్తూ, శ్రీరామనవమి కళ్యాణానికి విచ్చేయమని వేద పండితులు ప్రత్యేకంగా కోరారు. ఈ ఆహ్వానం కేవలం ఒక అధికారిక కార్యక్రమం మాత్రమే కాక,



2వ పేజీలో...

## తల్లడిల్లుతున్న.. తల్లి గోదారి

ప్రకృతి పొత్తిళ్ళపై నాట్యం చేస్తున్న భారీ యంత్రాలు

సీతారామ ప్రాజెక్టు కాలువ కరకట్టలే రాజమార్గాలు

ప్రకృతి,పర్యావరణం, భూగర్భ జలాలు, సర్వం.... సర్వనాశనం

ఉప్పు కల్లాల మాదిరిగా గోదావరిలో ఇసుక కల్లాలు

పట్టించుకునే నాధుడెవ్వరు...?

సొమ్ము ఒకరిది...సోకు ఒకరిది...!

పేటెంట్ దారు ఇష్టారాజ్యం...!

అశ్వాపురం, ప్రభాతవార్త: జీవనది గోదావరి ఇసుక మాఫియా కబంధహస్తాల్లో చిక్కుకొని తల్లడిల్లుతుంది. నడి గోదాట్లో భారీ యంత్రాలు నాట్యమాడుతున్నాయి. సముద్ర తీరంలో ఉప్పు కల్లాల మాదిరిగా గోదావరిలో ఇసుక కల్లాలు ఏర్పడ్డాయి. కిలోమీటర్ల పేరా రహదారులు మాఫియాకి రాజమార్గాలుగా నిర్మించుకొని సర్వం సర్వనాశనం చేస్తున్న ఈ మాఫియాను అరికట్టే వారెవరు, ప్రకృతిని,పర్యావరణాన్ని కాపాడే నాధుడు ఎవరు. అనేది బిలియన్ డాలర్ల ప్రశ్న గా ఏర్పడింది. అశ్వాపురం మండలంలోని బట్టిల గుంపు, రామ్ నగర్,ఇసుక ర్యాంపులలో నిర్వాహకులు ప్రకృతిని సజీవ సమాధి చేస్తున్నారు. తల్లి గోదారి భారీ యంత్రాల తాకిడితో తల్లడిల్లి పోతుంది.

## ఉమ్మడి ఖమ్మంపై భట్టి కనికరించేనా..!



2వ పేజీలో...

సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం వేగవంతానికి నిధులు కేటాయింపు జరిగేనా.....

ముగ్గురు మంత్రులపైఉమ్మడి జిల్లా ప్రజల ఆశలు....

నేడు అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న మల్లు భట్టి విక్రమార్క..

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క శుక్రవారం అసెంబ్లీలో 2026 27 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్నారు. ఈ బడ్జెట్ పై ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఉప ముఖ్యమంత్రి,రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క ఖమ్మం జిల్లాకు చెందిన వ్యక్తి కావడం వలన ఉమ్మడి జిల్లాకు సంబంధించి పలు పథకాలకు నిధులు కేటాయింపు ఎక్కువ ఉంటుందనే అంచనాలు ఉన్నాయి. అంతేకాకుండా రాష్ట్ర క్యాబినెట్ లో కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లు కూడా ఖమ్మం జిల్లాకు చెందినవారే కావడం వలన ప్రజలు భారీ అంచనాలను పెట్టుకుంటున్నారు.

## అంగరంగ వైభవంగా.. శ్రేయాస్ ఫ్యూచర్ సిటీ ప్రారంభం

కలెక్టరేట్ సమీపంలో ప్రాజెక్టు, బ్రోచర్ల ఆవిష్కరణ

సినీ నటి మీనాక్షీ చౌదరి సందడి

ఆకట్టుకున్న సింగర్ సునీత లైవ్ కాన్‌సెర్ట్

వేలాది మంది ప్రజలు, అభిమానులు హాజరు



16లో..

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త : ఖమ్మం ఉగాది పర్వదినాన కొత్త శోభను సంతరించుకుంది. తెలుగు ప్రజల గుండెల్లో శ్రేయస్ శ్రీనివాస్ చెరగని ముద్ర వేశారు. ఉగాది పండుగ సంద ర్భంగా ఖమ్మం నగరంలోని కొత్త కలెక్టరేట్ వద్ద 25 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో ఏర్పా టు చేసిన వెంచర్‌ను ప్రముఖ సినీ నటి మీనాక్షిచౌదరి వెంచర్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు.



## భట్టి చొరవ..

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రత్యేక కృషితో రూ.594 కోట్లు మంజూరు

జిల్లాలో ఐదు కీలక మార్గాల విస్తరణకు గ్రీన్ సిగ్నల్

నాలుగు వరుసల రోడ్లుగా ఆధునికీకరణ..

మారనున్న రవాణా ముఖచిత్రం

ఉగాది పండుగ పూట ఖమ్మం ప్రజలకు తీపి కబురు

2లో...

## ఖమ్మం రహదారులకు మహర్ధశ!

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త
ఖమ్మం జిల్లా వాసుల దశాబ్దాల కల నెరవేరబోతోంది. జిల్లా రవాణా వ్యవస్థలో సరికొత్త అధ్యాయం మొదలుకానుంది. మారుమూల గ్రామాల నుంచి పట్టణాలకు మహర్దశ కల్పిస్తూ, జిల్లా సమగ్రాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన ఉప ముఖ్యమంత్రి

# తల్లడిల్లుతున్న.. తల్లి గోదారి

## మొదటి పేజీ తరువాయి..



కిలోమీటర్ల మేర రహదారులు ఏర్పరచుకొని అందిన కాడికి భారీ యంత్రాలతో ఇసుకను తోడేస్తున్నారు.ప్రతి రోజూ లక్షల రూపాయలలో వ్యాపారం నిర్వహిస్తూ సర్వం ప్రకృతిని సర్వనాశనం చేస్తున్నారు.కొన్ని వేల కోట్ల రూపాయల ప్రభుత్వ ధనంతో నిర్మించిన సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కరకట్టలపై నిత్యం వందల లారీలు రాకపోకలు కొనసాగిస్తున్నాయి. ప్రాజెక్ట్ కాలువ పై వే బ్రిడ్జి ని ఏర్పాటుకు అనుమతులు ,కరకట్టపై అధిక లోడుతో లారీల రాకపోకలకు అనుమతులు ఏ విధంగా వచ్చాయి.రేపు రాబోయే రోజుల్లో అధిక లోడుతో ప్రయాణిస్తున్న రాకపోకల తో రేపు కట్ట ధ్వంసమై కుంగిపోతే ఈ నష్టానికి మూల్యం చెల్లించేవారెవరు.ఏ ప్రాతిపదికన అనుమతులు వచ్చాయి.అసలు బట్టెలగుంపు,రామ్ నగర్ ఇసుక రీచ్ లకు వచ్చిన అనుమతి ఎంత,వారు తోడేది ఎంత,గోదావరి నది నుండి ఇసుకను తోడి ఎక్కడ నిల్వ చేస్తున్నారు,నిర్దేశించిన ప్రదేశంలో కాకుండా వేరే భూములను లీజుకు తీసుకొని ఎలా నిల్వ చేస్తారు,గిరిజన సొసైటీ రైజింగ్ కాంట్రాక్టర్ పనితీరును ఎవరు పర్యవేక్షిస్తున్నారు, పర్యావరణానికి, ప్రకృతికి హాని కలిగించేలా నిర్దేశిత లోతు కంటే రెండు రెట్లు,మూడు రెట్లు లోతులో భారీ యంత్రాలతో ఇసుకనుతో డుతుంటే,పడిపోతున్న భూగర్భ జలాల కు బాధ్యులు ఎవరు,ఏ పర్యావరణ అధికారి, ర్యాంపులలో సీసీ కెమెరాల పర్యవేక్షణ ఎక్కడ, ఎక్కడికక్కడ గోదావరి నదిలో రహదారులు ఏర్పాటు చేసుకొని నడి గోదావరిలోకి కొన్ని కిలోమీటర్ల మేర రహదారులు ఏర్పాటు చేసుకొని ఇసుక మాఫియా చేస్తున్నారంటే సహకరిస్తున్న అధికారులు ఎవరు.అసలు వేరే మార్గాలు ఉన్నా సీతారామ ప్రాజెక్టు కాలువ కరకట్ట పై ఇసుక రవాణా కు మార్గం ఏర్పాటు చేసుకోవటానికి కారణం ఏమిటి,గోదావరిలో పదుల కిలోమీటర్ ల మేరా గ్రావెల్ తో రహదారుల ఏర్పాటుకు గ్రావెల్ ఎక్కడిది.ఏ శాఖ



అనుమతితో రహదారులు నిర్మించారు.సీతారామ ప్రాజెక్టు మట్టి కోసమే కరకట్ట వెంబడి ఇసుక రవాణా కు రాజమార్గం ఏర్పాటు చేసుకున్నారా, సామాన్యుడు ఒక ట్రాక్టర్ మట్టి తోలుకోవాలంటే సవాలక్ష అనుమతులు అడిగే అధికారులు వేల లారీల మట్టి తో గోదావరిలో రోడ్లు పోస్తున్నారంటే ఈ మాఫియా వెనుక ఉన్నది ఎవరు,ఈ ఇసుక తవ్వకాల్లో జీరో దందా ఎంత,ప్రాజెక్టు కాలువ రెండు పక్కలా ఉన్న కరకట్టలపై సక్రమానికి ఒక మార్గం,అక్రమానికి మరో మార్గమా,ఇవన్నీ సమాధానాలు లేని ప్రశ్నలు. ప్రకృతి ప్రేమికులకు బిలియన్ డాలర్ల ప్రశ్నలు. ప్రతి చిన్న విషయానికి స్పందించే అధికారులు కోట్ల రూపాయల మాఫియా జరుగుతున్న ఎందుకు పట్టించుకోవట్లేదు అనేది కూడా అంతుచిక్కని ప్రశ్న,ఇంత జరుగుతున్నా వేలకోట్ల రూపాయల నిధులు వెచ్చించి,నిర్మించిన సీతారామ ప్రాజెక్టు కాలువ కట్టలపై రాజ మార్గాలు ఏర్పాటు చేసుకున్నా,నడి గోదాట్లోకి అక్రమంగా గ్రావెల్ రవాణా చేసి రహదారులు నిర్మించినా,ఈ రహదారుల నిర్మాణానికి అనుమతులు లేకుండా గ్రావెల్ తోలినా,నిర్దేశించిన పరిమాణం కంటే రెట్టింపు లోతులో ఇసుకను తవ్వి భూగర్భ జలాలను అడుగంటించినా, పర్యావరణాన్ని భ్రష్టు పట్టించినా పట్టించుకోని అధికారులు. అంతా మామూలే అందరికీ మామూలు ఇచ్చాం అంటున్న నిర్వాహకులు. సమగ్ర విచారణ జరపాలి అక్రమ రవాణాలను అరికట్టాలని కోరుతున్న పర్యావరణ ప్రేమికులు.అధికారులు ఏ మేరకు స్పందిస్తారు అనేది వేచి చూడాలి.

# ఉమ్మడి ఖమ్మంపై భట్టి కనికరించేనా.....!

## మొదటి పేజీ తరువాయి..

గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలకు ఈసారైనా నిధుల కేటాయింపు ఉంటుందో లేదో వేచి చూడాల్సిన పరిస్థితి ఉన్నది.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు తోడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక సాగునీటి ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నవి వాటికి పూర్తిస్థాయిలో నిధులు కేటాయింపు లేనందు వలన వాటి పనులు వేగవంతంగా జరగడం లేదని ఆరోపణలు ఉన్నాయి.ఈ నేపథ్యంలో బట్టి ప్రవేశపెట్టే బడ్జెట్లో కేటాయింపులు ఏ విధంగా ఉంటాయో వేచి చూడాలి.

### ఈసారైనా సాగునీటి ప్రాజెక్టులు పూర్తయ్యేనా..?

ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాద్ జిల్లాలోని సుమారు 10 లక్షల ఎకరాల ఆయకట్టును సస్యశ్యామలం చేసే లక్ష్యంతో నిర్మిస్తున్న సీతారామ ఎత్తిపోతల పథఖానికి సంబందించిన పనులు ఇంకా పూర్తికాలేదు. ఈ పథక నిర్మాణం జరిగి గోదావరి జలాలు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భూములను ఎప్పుడు తడుపుతాయో నని రైతులు ఎదురు చూస్తున్నారు. సీతారామ ప్రాజెక్టు పనులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది 2016 ఫిబ్రవరి 16నరూ 7,926 కోట్లతో ఆనాటి ప్రభుత్వం ఈ పథకానికి పరిపాలన అనుమతి ఇచ్చింది. ఆ వెంటనే పనులను ప్రారంభించింది ఆ తర్వాత 2018లో ఈ ప్రాజెక్టు అంచనా వేయాన్ని రూ 13,057.98 కోట్లకు పెంచింది. కాగా 2023లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణం పై సమీక్షించింది. చేపట్టిన పనులకు,పెరిగిన ధరలు, ఇంకా పిలవాల్సిన టెండర్లు, డిస్ట్రిబ్యూటరీ పనులకు కలిపి దాదాపు 18,900 కోట్లు అవుతుందని అంచనా వేశారు. ఆ తర్వాత దానిని 19800 కోట్లకు పెంచారు. 2024లో రెండు పంప్ హౌజ్ లను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించినప్పటికీ డిస్ట్రిబ్యూటరీ పనులు ఇంకా పూర్తిస్థాయిలో నిర్మాణం కాలేదు.అంతేకాకుండా గోదావరి జలాలను పాలేరు జలాశయంలోకి కలిపే లింకు కెనాల్ పనులు పూర్తికాలేదు. వీటికి సంబంధించిన బడ్జెట్ ను పూర్తిస్థాయిలో ప్రవేశ పెడతారని రైతాంగం ఎదురుచూస్తుంది. పాలేరులో నిర్మిస్తున్న జేఎన్టీయూ కాలేజీలో పూర్తి మోలిక సదుపాయాల కల్పన జరగలేదు . దాని వలన విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు ఈ కళాశాలకు సంబంధించి నిధులు కేటాయింపు ఉంటుందో లేదో వేచి చూడాలి. అదేవిధంగా ఏప్రిల్ నుండి రెండో దశ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన నిధులు కూడా కేటాయింపు పెద్ద మొత్తంలో ఉండాల్సిన అవసరం ఉన్నది. వీటితోపాటు ఉమ్మడి జిల్లాలో చిన్న చిన్న సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు ఎక్కడెక్కడే నిలిచాయి వాటి పురోగతికి నిధులను కేటాయించే అవకాశం ఉందని నీటిపారుదల శాఖకు చెందిన అధికారులు పేర్కొంటున్నారు. పాలేరు లింకు కెనాల్ పనులు వేగవంతంగా జరగాలంటే నిధుల కేటాయింపు ఉండాలని నిధులు లేని కారణంగానే పనులు జరగడం లేదని పలువురు పేర్కొంటున్నారు. పలు ప్రాజెక్టుల కింద భూములు కోల్పోతున్న వారికి నష్టపరిహారం అందించే విషయంలో కూడా ప్రభుత్వం తాత్సారం చేస్తుందని విమర్శలు నెలకొన్నాయి వీటన్నిటికీ సంబంధించి శుక్రవారం బట్టి ప్రవేశపెట్టే బడ్జెట్లో కేటాయింపులు ఆధారంగానే ఇవి ముందుకు సాగే అవకాశం ఉంది.

# భట్టి చొరవ.. ఖమ్మం రహదారులకు మహర్దశ!

## మొదటి పేజీ తరువాయి..

మల్లు భట్టి విక్రమార్క అసాధారణ చొరవ చూపారు. ఆయన పట్టుదలతో జిల్లాలోని ఐదు ప్రధాన రహదారుల విస్తరణకు (జీవో ఎంఎస్ 15 /16032026) ఏకంగా రూ.594 కోట్ల భారీ నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నిధులతో కీలక మార్గాలను నాలుగు వరుసల (ఫోర్ లేన్) రహదారులుగా అభివృద్ధి చేయనున్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజు నుంచే జిల్లా అభివృద్ధిపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (బీతిలీ) పద్ధతిలో ఈ రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడంలో ఆయన పాత్ర కీలకం. ఈ రహదారుల వగ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు సౌకర్యవంతమైన రాకపోకలను కల్పించడం, వ్యవసాయ ఉత్పత్తుల రవాణాను సులభతరం చేయడం లక్ష ్యంగా ఈ రహదారుల విస్తరణను ప్రభుత్వం చేపడుతోంది.!! ఈ రదారుల విస్తరణ వల్ల ఖమ్మం, వైరా, మధిర నియోజకవర్గంలో కనెక్టివిటీ పెరగండతో పాటు స్థానికంగా ఆర్థిక వ్యవస్థకు ఊతం లభించనుంది. రవాణా ఖర్చులు తగ్గడంతో రైతులు, వ్యాపారులకు ప్రయోజనం చేకూరనుంది.రహదారులు విస్తరణ

1.!! వైరా నుండి జగ్గయ్యపేట వరకు హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిని కలుపుతూ నాలుగు వరుసల రహదారిగా విస్తరణ


జగ్గయ్యపేట, బోనకల్ , రావినూతల, ముజఫర్ నగర్, జానకీపురం, పెద్దబీరవల్లి, పాలడుగు, సీతానగరం, గొల్లపూడి, రెబ్బవరం, తాటిపూడి, జింకల గూడెం. సోమవరం మీదుగా వైరా వరకు. ఈ రహదారి మొత్తం 25.2 కిలోమీటర్ల రహదారి విస్తరణకు రూ.151.20 కోట్ల నిధుల మంజూరు

2. మధిర నుంచి తూటికుంట్ల వరకు నాలుగు వరుసల రహదారిగా విస్తరణ. మధిర, జిలుగుమాడు, ఆత్కూరు, కిష్టాపురం, సిరిపురం, కలకోట, బ్రాహ్మణపల్లి మీదుగా తూటికుంట్ల వరకు విస్తరణ. ఈ రహదారి మొత్తం 13.50 కిలోమీటర్ల మేర రహదారి విస్తరణకు రూ. 81 కోట్ల నిధుల మంజూరు.!!

3. మధిర నుంచి ఎర్రుపాలెం వరకు నాలుగు వరుసల రహదారి విస్తరణ. మధిర, ఎల్లెందులపాడు, దెందుకూరు, మీనవోలు మీదుగా ఎర్రుపాలెం వరకు నాలుగు వరుసల రహదారి విస్తరణ. ఈ రహదారి మొత్తం 18.40 కిలోమీటర్ల మేర రూ.110.40 కోట్ల నిధులు మంజూరు.

4. ఖమ్మం నుంచి బోనకల్ వరకు నాలుగు వరుసల రహదారి విస్తరణ. ఖమ్మం, కొత్తూరు, దంసలాపురం, గాంధీనగరం, రామకృష్ణాపురం, పందిళ్లపల్లి, జగన్నాథపురం, నాగులవంచ, ముష్టికుంట్ల మీదుగా బోనకల్ వరకు రహదారి విస్తరణ. మొత్తంగా 28.03 కిలోమీటర్ల మేర రహదారి విస్తరణకు రూ.157.23 కోట్ల నిధుల మంజూరు.

5. బోనకల్, ఆళ్లపాడు, రాయన్నపేట, వంగవీడు వరకు నాలుగు వరుసల రహదారి విస్తరణ. బోనకల్, ఆళ్లపాడు, రాయన్నపేట మీదుగా వంగవీడు వరకు రహదారి విస్తరణ. మొత్తంగా 15.72 కిలోమీటర్ల మేర రహదారికి విస్తరణకు రూ.94.32 కోట్ల నిధుల మంజూరు అయ్యాయి.



# సీతారాముల కల్యాణ ఆహ్వానం

## మొదటి పేజీ తరువాయి..

దైవ సంకల్పానికి ప్రతీకగా, ధర్మపాలనలో రాష్ట్ర నాయకత్వం భాగస్వామ్యం కావాలనే ఆధ్యాత్మిక భావనను ప్రతిబింబించింది. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, డైరెక్టర్ హనుమంతరావు, కార్యనిర్వహణ అధికారి దామోదర్ రావు, ఆలయ అర్చకులు కలిసి సీఎంను ఆహ్వానించగా, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు పొంగిలేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ వెం నరేందర్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వేద పండితులు సీఎంకు వేద ఆశీర్వచనాలు అందించి, స్వామివారి తీర్థప్రసాదాలు సమర్పించారు. ఈ ఆహ్వాన కార్యక్రమం భక్తి, సంప్రదాయం, రాష్ట్ర పాలన – ఈ మూడు అంశాల సమన్వయానికి ప్రతీకగా నిలిచింది. భద్రాద్రి క్షేత్ర మహిమను ప్రపంచానికి చాటే ఈ మహోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరు మరింత వైభవాన్ని తీసుకురానుంది.

## వైరా క్యాంప్ ఆఫీసులో పంచాంగ శ్రవణం

*వైరా టౌన్ మార్చి 19 (ప్రభాతవార్త)*

వైరాలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో గురువారం సాయంత్రం పంచాంగ శ్రవణం నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు రాందాస్ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ కోదండ రామాలయం ఆలయ పూజారి సురేష్ శర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం రాశుల వారీగా చదివి వినిపించారు. జీవితమంటేనే జయ అపజయాలు సుఖదుఃఖాల మేలి కలయకని వివరించారు శ్రీ పరాభవన సంవత్సరం అందరికీ మేలు చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎదునూరి సీతారాములు, మార్కెట్ కమిటీ చైర్మన్ బొర్ర గంగారావు, వీరంశెట్టి సీతారాములు, శీలం చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా కొత్త లింగాల కోట మైసమ్మ జాతర మహోత్సవ వేడుకలు

**ఎమ్మెల్యే కోరం కనకయ్య, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు**

**సర్పంచ్ ఇట్ట శ్రీనివాసరావు ను సన్మానించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**భక్తులతో కిటకిటలాడిన ఆలయంబందోబస్తు నిర్వహించిన పోలీసులు**

*కామేపల్లి, మార్చి 19 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయం లో వార్షిక ఉగాది జాతర మహోత్సవ వేడుకలను దేవాదా య ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ ఇట్ట శ్రీనివాసరావు సారధ్యంలో గురువారం వైభవంగా నిర్వహించారు. వేడుకలను పురస్కరించుకొని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రామ్ రెడ్డి జగన్నాథరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని దేవాల య కార్యనిర్వహణ అధికారి కొండ కింది వేణుగోపాలాచార్యులు, పూజారి బాచి మంచి పుల్లయ్య శర్మ, సర్పంచ్ ఇట్టా శ్రీనివాసరావు సాదరంగా ఆహ్వానించి శాలువా కప్పి సత్కరించారు. జాతర మహోత్సవ వేడుకలను ప్రశాంతంగా విజయవంతంగా నిర్వహించినందుకు గాను సర్పంచ్ శ్రీనివాసరావు, ఈవో వేణుగోపాలాచార్యులు, జూనియర్ అసిస్టెంట్ బి.వరప్రసాద్, సిబ్బందిని ఎమ్మెల్యే కనకయ్య, గోపాల్ రెడ్డి అభినందించారు. వారికి శాలువా కపి సత్కరించారు. ఆలయంలో అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ బద్ధంగా నిర్వహించిన జాతర మహోత్సవం, కుంకుమ పూజ, అభిషేకాలు, విగ్నేశ్వరుని పూజ కార్యక్రమం లో కామేపల్లి మండల భక్తులతో పాటు, ఉమ్మడి ఖమ్మం జిల్లా, సమీపంలోని మహబూబాబాద్ జిల్లా నుండి కూడా భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చి పూజలు నిర్వహించారు. మొక్కులు చెల్లిం చుకున్నారు. నూతన వాహనాల కూడా వేద పండితులు పూజలు నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కారేపల్లి సి ఐ ఎన్. సాగర్, స్థానిక ఎస్సై పి.శ్రీకాంత్ ఆధ్వర్యం లో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిం చారు. గత ఏడాది కంటే ఈ ఏడాది జాతర మహోత్సవ వేడుకల ప్రాధాన్యత మరింతగా పెరిగింది. భక్త జనం, గ్రామ, మండల వాసులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో ఆలయం కిటకిటలాడింది. దీంతో పండుగ వాతావరణం తో పాటు ఆధ్యాత్మిక వాతావరణం, కోలాహలం నెలకొంది. విజయవంతంగా జరిగిన ఈ జాతర మహోత్సవ వేడుకల్లో గ్రామ పెద్దలు ఎడ్లపల్లి శేషగిరిరావు, పగిడిపల్లి కాటయ్య, తోటకూరి సీతయ్య, నల్లమోతు వెంకట నరసయ్య, ధనియాకుల హనుమంతరావు, ఆలోత్ శివ, సర్పంచ్ దారావత్ అనురాధ, మద్దినేని రమేష్ బాబు, కిన్నెర నాగయ్య, చల్ల మల్లత్యదితరులు పాల్గొన్నారు.





## కామేపల్లిలో భగత్ సింగ్ 95వ,వర్ధంతి సభల పోస్టర్ ఆవిష్కరణ

*కామేపల్లి, మార్చి 19 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల కేంద్రంలో విప్లవ వీరులు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ ల 95వ, వర్ధంతి సభల వాల్ పోస్టర్లను పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వి.రాకేష్ గురువారం ఆవిష్కరించారు. ఈ నెల 23 నుండి 30 వరకు పి వై ఎల్, పిడిఎస్ యు తెలంగాణ రాష్ట్ర కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన అమరవీరుల వర్ధంతి ఉత్సవాల పోస్టర్లను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎన్ వి రాకేష్ మాట్లాడుతూ దేశ స్వేచ్ఛ కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల ఆశయాలను గెలిపించడమే నేటి యువత ముందున్న ప్రధాన కర్తవ్యమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా యుద్ధోన్మాదాన్ని రగిలిస్తున్న అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా యువత పోరాడాలని, అలాగే ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే ఖినూతన జాతీయ విద్యా విధానం 2020ఖిని కేంద్ర ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో చదువుకున్న 25 కోట్ల మంది నిరుద్యోగ యువతకు వెంటనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారం రోజుల పాటు జరిగే ఈ పోరాట సభల్లో కామేపల్లి మండలంలోని విద్యార్థులు, యువత, మేధావులు, సామాజిక విప్లవకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాకేష్ పిలుపునిచ్చారు. ఈ ఆవిష్కరణలో యువకులు నరేష్, మురళి, గోవర్ధన్, భూపతి, కళ్యాణ, అఖిల్, చరణ్ పాల్గొన్నారు.






## అంబులెన్స్ లోనే ప్రసవం... తల్లి బిడ్డ క్షేమం

*దమ్మపేట రూరల్ మార్చి 19 ప్రభాతవార్త :*

అంబులెన్స్ లోనే మహిళ ప్రసరించిన సంఘటన మండల పరిధిలోని గండు గులపల్లిలో ఉగాది పర్వదినాన చోటుచేసుకుంది. మండల పరిధిలోని గండిగులపల్లి గ్రామానికి చెందిన తాటి కృష్ణకుమారి ప్రసవ వేదనతో



బాధపడుతుండగా 108 అంబులెన్స్ కు కుటుంబ సభ్యులు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రసవ వేదనతో బాధపడుతున్న కృష్ణ కుమారి ని ఈఎంటి చీమల పరీక్షి ంచగా ఆమెకు తీవ్ర ప్రసవ వేదనలో ఉన్నట్లు గుర్తించారు. అంబులెన్స్ లో ఆమెను తీసుకొని వైద్య పరీక్షలు చేసి ఆసుపత్రికి తరలిస్తూ ఉండగా మార్గమధ్యంలో అంబులెన్స్ లోనే కృష్ణకుమారి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. ప్రసవం అనంతరం తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు. అత్యవసర సమయంలో చాకచక్యంగా స్పందించిన ఈ ఎంటి రాము చీమల, పైలెట్ లాల్ సింగ్ ను స్థానికులు అభినందించారు.

## పదిమంది పేకాట రాయుళ్ల అరెస్టు..

**రూ5500 నగదు నాలుగు మోటర్ సైకిల్ స్వాధీనం**

*మధిర మార్చి 19 ప్రభాతవార్త*

మధిర మండల పరిధిలోని రాయపట్నం శివారు వైరా ఏటిలో పేకాట ఆడుతున్న పదిమందిని అదుపులోకి తీసుకున్నట్లు పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ దోమల రమేష్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు పేకాట ఆడుతున్న ప్రాంతానికి చేరుకొని పదిమంది వ్యక్తులతో పాటు 5500 నాలుగు మోటర్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. అదుపులోకి తీసుకున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. మధిర పట్టణసర్కిల్ పరిధిలో పేకాట గంజాయి ఇతర నిషేధిత కార్యకలాపాలను కొనసాగించే వారిపై కఠినంగా వ్యవహరించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు తమకు తెలిసిన సమాచారాన్ని పోలీసులకు తెలుపడం ద్వారా తమ వంతు తోడ్పాటున అందించాలని సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని టౌన్ ఎస్ హెచ్ ఓ దోమల రమేష్ తెలిపారు.

## ఆడిస్తానంటూ అఘాయిత్యం

**మూడేళ్ల చిన్నారిపై బాలుడి అత్యాచారం**

**అశ్వారావుపేటలో దారుణం**

**పోక్సో కేసు నమోదు**

**బాధిత బాలికకు వైద్య పరీక్షలు**

*అశ్వారావు పేట/ప్రభాతవార్త*

ఆడించే మిషతో ఎనిమిదవ తరగతి చదువుతున్న ఓ బాలుడు మూడేళ్ళ చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడిన అరుదైన సంఘటన అశ్వారావుపేటలో వెలుగు చూసింది. ఎనిమిదవ తరగతి చదువుతున్న 9 ఏళ్ల ఈ నిందితుడు..పక్కింటి పసికందు పై ఇలాంటి అఘాయిత్యానికొడిగట్టి దారుణం తలపెట్టాడు. తరచూ ఇలా కొనసాగుతున్నట్లు ప్రాథమికంగా అనుమానాలున్నప్పటికీ.,వైద్య పరీక్షలు పూర్తయితేనే తప్ప ఇతిమిద్ధంగా తెలియదు. బాధిత బాలిక ఇక్కడ తన తాత వద్ద ఉంటున్నది. ఈఘోరం జరిగిన తర్వాత పాప అనారోగ్యంతో అవస్థలు పడుతుండగా తన తాత గమనించి ఆరా తీస్తే విషయమంతా బయటికొచ్చింది. వెంటనే పోలీస్‌ని ఆశ్రయించి ఫిర్యాదు చేయగా వారు పోక్సో చట్టంకింద కేసు నమోదు చేశారు. స్టేషన్‌హౌస్ ఆఫీసర్ యయాతిరాజు ప్రభాతవార్తకు ఈ విషయాన్ని చెప్పారు. ఇద్దరూ మైనర్లయినందున చట్టపరిధిలో జాగ్రత్తగా విచారణ జరుపుతామని రాజు పేర్కొన్నారు. రాత్రి 8గంటల సమయంలో వైద్య పరీక్షల కోసం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

=============

ప్రత్యేక న్యాయ విచారణ

==========

ఇలాటి పోక్సో కేసుల్లో నిందితులు 18 ఏళ్ళ లోపు వయసున్న మైనర్లయితే.,జువైనల్ జస్టిస్ బోర్డ్ (జెజెబి) ద్వారా న్యాయ విచారణ జరుగుతుంది. జెజె ఏక్ట్ సెక్షన్ 12 ప్రకారం విధిగా బెయిల్ మంజూరు చేయాలని.,సాధారణ జైళ్ళల్లో రిమాండ్ చేస్తే అక్కడి కరుడుగట్టిన నేరస్థుల సాంగత్యం మైనర్లకు నైతికంగా భౌతికంగా ప్రమాదాన్ని తెచ్చిపెడుతుందని చట్టంలో పొందుపరిచారు. ఒకవేళ ఏదేని పరిస్థితుల్లో బెయిల్ మంజూరుకాకపోయినా జైలుకి కాకుండా స్పెషల్‌హోమ్ కి పంపాలని, తీర్పుద్వారా శిక్ష పడితే గరిష్ఠంగా మూడేళ్లు మాత్రమేనని కూడా ఈ చట్టంలో సూచించారు. సెక్షన్ 23 ద్వారా మైనర్ నిందితులకు ఇంకో సదవకాశాన్ని అందించారు. వీళ్ళకు క్రిమినల్ రికార్డ్ ఉండదని, వారి భవిష్యత్ ఉద్యోగాలు లేదా ఇతరత్రా ఇంకేదేని ఉపాధి, వ్యాపకాలకు ఈ కేసు ఆటంకం కాదని జెజె చట్టంలో వివరించారు.

# భద్రాచలంలో "భద్రగిరి మార్ట్" సిద్ధం..

**- శ్రీరామనవమికి ప్రారంభం**

**- పనులు వేగవంతం.. 25లోపు పూర్తి లక్ష్యం**

భద్రాచలం ప్రభాతవార్త మార్చి19:

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సూచనల మేరకు, భద్రాచలంలోని భద్రగిరి మార్ట్ అభివృద్ధి పనులను వేగవంతం చేసి ఈ నెల 25లోపు పూర్తి చేయాలని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ సంబంధిత ఇంజనీర్లకు ఆదేశించారు. గురువారం ఆయన భద్రగిరి మార్ట్ పనులను పరిశీలించి, పెయింటింగ్, ర్యాక్ ఫిట్టింగ్ వంటి పనులు త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు.

**- వినియోగదారులకు సౌకర్యవంతమైన ఏర్పాట్లు**

నిత్యవసర సరుకులు పొందికగా అమర్చేందుకు సరుకుల పరిమాణాల ప్రకారం ర్యాకులు ఏర్పాటు చేయాలని, వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రతి వస్తువు సులభంగా అందేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

**- గిరిజన ఉత్పత్తులకు ఒకే వేదిక**

ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఐటీడీఏ) ఆధ్వర్యంలో ప్రస్తుత గిరి బజార్‌ను భద్రగిరి మార్ట్‌గా అప్‌గ్రేడ్ చేస్తున్నారు. సుమారు ..15 లక్షల వ్యయంతో అభివృద్ధి చేస్తున్న ఈ మార్ట్‌ను మార్చి 27న శ్రీరామనవమి






రోజున ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. గిరిజనులు తయారు చేసే సాంప్రదాయ మరియు అటవీ ఉత్పత్తులకు మార్కెటింగ్ వేదికగా ఇది పనిచేయనుంది.

**- మిల్లెట్ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్**

ఏజెన్సీ ప్రాంత గిరిజన మహిళలు తయారు చేసే మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపువ్వుతో తయారుచేసిన లడ్డూలు, బర్ఫీలు, టీ పొడి, కరక్కాయ ఉత్పత్తులు ఇప్పటికే మార్కెట్లో మంచి డిమాండ్‌ను సొంతం చేసుకున్నాయి. తేనె, సబ్బులు, షాంపూలు, అటవీ పండ్లు, ఆర్గానిక్ ధాన్యాలు, పప్పు దినుసులు కూడా మార్ట్‌లో విక్రయించనున్నారు.

**- గిరిజన కుటుంబాలకు ఉపాధి - మధ్యవర్తులకు చెక్**

భద్రగిరి మార్ట్ ద్వారా సుమారు 100 గిరిజన కుటుంబాలు లబ్ధి పొందటంతో పాటు, పదిమంది కుటుంబాలకు ప్రత్యక్ష ఉపాధి లభించనుంది. మధ్యవర్తుల పాత్రను తగ్గిస్తూ, స్వయం సహాయక బృందాల ఉత్పత్తులకు నేరుగా మార్కెట్ కల్పించడం ఈ మార్ట్ ప్రధాన లక్ష్యం అని ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. గిరిజన సంతల వాతావరణాన్ని పునఃసృష్టించేలా రూపొందిస్తున్న ఈ మార్ట్‌లో వినియోగదారులు నిత్యవసర సరుకులు కొనుగోలు చేసి గిరిజనులకు ఆర్థికంగా చేయూత అందించాలని అధికారులు కోరారు.




# ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ దంపతుల ప్రత్యేక దర్శనం

**- సాంప్రదాయ స్వాగతం.. స్వామివారి ఆశీస్సులు**

భద్రాచలం ప్రభాతవార్త కల్చరర్ :



శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య దంపతులు గురువారం ఉదయం స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. దేవస్థానానికి విచ్చేసిన ఆయనకు పర్యవేక్షకుడు సాయిబాబా, అర్చక స్వాములు ఆలయ సాంప్రదాయం ప్రకారం ఘన స్వాగతం పలికారు. ముందుగా బలపీఠం వద్ద పూజలు నిర్వహించిన అనంతరం గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. తదనంతరం లక్ష్మీ తాయారు అమ్మవారిని, ఆంజనేయ స్వామిని దర్శించుకొని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా అర్చక స్వాములు స్వామివారి పట్టు వస్త్రాలు సమర్పించి ఆలయ విశిష్టతను వివరించారు. అలాగే తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాగేంద్రబాబు, టౌన్ ఎస్ఐ రామకృష్ణ ప్రసాద్‌తో పాటు అర్చక స్వాములు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# ఉగాది ఆధ్యాత్మిక ఆరంభం - భద్రాచలంలో పంచాంగ శ్రవణ ఘనత





**భద్రాచలం ప్రభాతవార్త:** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ భద్రాచలం సీతారామచంద్రస్వామివారి సన్నిధిలో పంచాంగ శ్రవణం వైభవంగా నిర్వహించబడింది. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య నూతన సంవత్సరానికి సంబంధించిన గ్రహగతులు, రాశిఫలాలు, శుభాశుభ సూచనలు భక్తులకు వివరించారు. పంచాంగ శ్రవణం అనేది కేవలం కాలగణన కాకుండా, భవిష్యత్ జీవన విధానానికి మార్గదర్శకం అనే భావనను ప్రతిబింబించింది. ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడుతూ ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది.

**- భక్తి, విశ్వాసం, సంప్రదాయం – ఉగాది సందేశంలోని అంతర్భావం**

ఉగాది పండుగలో పంచాంగ శ్రవణం ఒక ముఖ్యమైన ఆచారం. ఇది వ్యక్తిగత జీవితం మాత్రమే కాకుండా సమాజం, వ్యవసాయం, వాణిజ్యం వంటి రంగాలకు దిశానిర్దేశం చేస్తుందని పండితులు వివరించారు. భద్రాచలంలో జరిగిన ఈ కార్యక్రమం ద్వారా "ధర్మం, కర్తవ్యం, సమన్వయం" అనే మూడు మూల్యాలు ప్రతిధ్వనించాయి. భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందుతూ కొత్త సంవత్సరాన్ని ధైర్యంగా, ధర్మబద్ధంగా ప్రారంభించాలని సంకల్పించారు.

**– ఆధ్యాత్మికతతో సమాజ దిశ – పంచాంగ శ్రవణం ప్రాధాన్యం**

ప్రస్తుత వేగవంతమైన జీవనశైలిలో పంచాంగ శ్రవణం వంటి ఆచారాలు మన సంస్కృతికి అద్దం పడుతున్నాయి. భద్రాచలం వంటి పవిత్ర క్షేత్రంలో నిర్వహించడం ద్వారా ఈ ఆచారం మరింత ప్రాముఖ్యత సంతరించుకుంది. ఇది కేవలం జాతకాలు వినడమే కాకుండా, కాలచక్రాన్ని అర్థం చేసుకొని, వ్యక్తిగత మరియు సామూహిక జీవితాన్ని సమతుల్యంగా నడిపే స్ఫూర్తిని ఇస్తుంది. ఈ నేపథ్యంలో ఉగాది పండుగను భక్తి, శాంతి, సామరస్యానికి సంకేతంగా భావిస్తూ, ప్రజలలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోంది.

# అంబరాన్ని అంటిన ఉగాది సంబరాలు

**- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**- పలువురికి సన్మానాలు**

చర్ల,మార్చి 19, ( ప్రభాతవార్త ):



చర్ల మండల కేంద్రంలో నగార ( నటులు గాయకులు రసజ్ఞులు ) ఆద్వర్యంలో స్థానిక గ్రంథాలయ ఆవరణలో నిర్వహించిన ఉగాది సంబరాలు అంబరాన్ని అంటాయి. గత రెండేళ్లుగా నిర్వహిస్తున్న ఉగాది సంబరాలతో చర్లలో పండుగ వాతావరణం నెలకొంది. మొదట గ్రామ పెద్దలతో జ్యోతి ప్రజ్వలణ చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మేజర్ పంచాయతీ సర్పంచి ఉప సర్పంచి దంపతులు వేదిక మీద ఉండగా వారి సమక్షంలో వేద పండితులు విశ్వనాధశర్మ చే పంచాగ శ్రవణం చేసారు. అనంతరం వివిధ పాఠశాల విద్యార్థులు విద్యార్థినులు వేసిన నృత్యాలు పలువురిని అలరించాయి. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది వివిధ విభాగాల్లో నిలిచిన వారికి సన్మానాలు చేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు రాజకీయ నాయకులు వ్యాపారులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇంతటి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నగార నిర్వహులు జవ్వాది రవిచంద్ర కుమార్ మేడిచర్ల కుమార్ లక్ష్మణ్ కుమార్ తడికల లాలయ్య తాండవ రాయుడు సంపత్ కుమార్ తడికల నానిలకు అభినందనలు తెలిపారు.

# పద్మశాలీల సేవకు ఘన సన్మానం

**- సీతారాముల కళ్యాణానికి నూలుపోగులు..**

**- సేవలో నిలిచిన పద్మశాలి ప్రముఖులు**

భద్రాచలం, ప్రభాతవార్త మార్చి 19:



శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా సీతమ్మ, రాముడు, లక్ష్మణుడు, హనుమంతులకు పట్టు వస్త్రాల తయారీలో విశేషంగా సేవలందించిన పద్మశాలి సంఘం ప్రముఖులు చెన్నా ఉపేందర్, చిందకింది సిద్దులను భద్రాచలం పద్మశాలి కులస్తుల తరఫున సాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భద్రాచలం పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి, వ్యవస్థాపకులు పోట్టా బత్తుల సత్యనారాయణ మాట్లాడుతూ, సాక్షాత్తు శ్రీ సీతారామచంద్ర స్వామి దివ్యమూర్తులకు పట్టు వస్త్రాలను స్వయంగా తయారు చేసి వారి కళ్యాణ మహోత్సవంలో ఉపయోగించడానికి సమర్పించడం గొప్ప పుణ్యకార్యమని అన్నారు. స్థానిక దివ్యక్షేత్రాలలో భక్తి పారవశ్యంతో, అత్యంత శ్రద్ధతో తయారు చేసిన ఈ వస్త్రాలను దేవస్థాన అధికారులకు అందజేయడం అఖిల భారత పద్మశాలి కులబాంధవ్యాలకు గర్వకారణమని ఆయన కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో స్థానిక పద్మశాలి సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి వై. సూరిబాబు, సంఘం కార్యదర్శి చందనాల రవీందర్, జొన్నాదుల రాజా, దేవరపల్లి వెంకటేశ్వర్లు, గడ్డం రాజు, సహాయ ఫౌండేషన్ అధ్యక్షులు బిర్రు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బస్సు షెల్టర్ ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ మండల పరిధిలోని జింకలగూడెం గ్రామంలో ఐటీసీ సిఎస్ఆర్ నిధులు సుమారు 9 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన బస్ షెల్టర్ ను గురువారం పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, ఎంపీడీవో జమలారెడ్డి, ఐటిసి పిఎస్పీడీ అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ చెంగల్ రావు, స్థానిక సర్పంచ్ బొర్రా సుభద్ర, అంజనాపురం సర్పంచ్ బానోత్ నరసింహ, పినపాక పట్టి నగర్ సర్పంచ్ బానోత్ పద్మ, మొరంపల్లి బంజర మాజీ ఉపసర్పంచ్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, షేక్ షరీఫ్, సయ్యద్ సమీర్, షేక్ అబ్దుల్లా, షేక్ షబ్బీర్, షేక్ గులాం, సయ్యద్ రియాజ్ సయ్యద్ అమీర్, చిన్న మదర్, మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వైద్యానికి ఐటిసి సహకారం

**– పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** విద్య వైద్యానికి ఐటిసి సహకారంతో సిఎస్ఆర్ నిధులనుండి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోరంపల్లి బంజర ప్రాథమిక వైద్యశాల పునర్నిర్మాణం ఆయుర్వేద వైద్యశాల కు మెడికల్ గది నిర్మాణం ,మరుగుదొడ్ల నిర్మాణం కు ఐ టి సి సిఎస్ఆర్ నిధుల ద్వారా నిర్మించిన వాటిని గురువారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో ఐటీసీ ఉండడం ఐటిసి సిఎస్ఆర్ నిధుల నుండి విద్యా వైద్యానికి అవసరమైన మేరకు నిధులు ఖర్చు చేస్తున్నారని అన్నారు. ఐ టి సి సి ఎస్ ఆర్ నిధులనుండి అండ్ హ్యాండ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సుమారు 50 లక్షలు రూపాయల ఖర్చుతో పునర్నిర్మాణ పనులతో పాటు నూతన గదుల నిర్మాణం చేపట్టటం అభినందనీయమని అన్నారు. పి హెచ్ సి లో ఇప్పటివరకు ఎటువంటి ఫిర్యాదులు రాలేదని ఇక్కడ ఉన్న వైద్యులు సిబ్బంది రోగులకు అన్ని విధాలుగా వైద్యం చేస్తున్నారని వైద్య సిబ్బంది వైద్యులను కొనియాడారు. పిహెచ్సి వైద్యశాల అభివృద్ధికి సహకరించిన హ్యాండిల్ హ్యాండ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఐటిసి పిఎస్పీడీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీధర్, ఎంపీడీవో జమలారెడ్డి, పంచాయతీరాజ్ డిఇ వెంకటేశ్వరరావు, స్థానిక



సర్పంచ్ బొర్రా సుభద్ర పిహెచ్సి వైద్యులు డాక్టర్ పావని, ఆయుర్వేద వైద్యులు విజయ, హెచ్ ఈ ఓ రవి, అంజనాపురం సర్పంచ్ భానోత్ నరసింహ, బూర్గంపహాడ్ సర్పంచ్ మంద నాగరాజు, పినపాక పట్టి నగర్ సర్పంచ్ బానోత్ పద్మ, వేపల గడ్డ సర్పంచ్ బొల్లి నిరోషా, లక్ష్మీ ్మపురం సర్పంచ్ బాదం వెంకటేశ్వర్ రెడ్డి, ముసలి మడుగు సర్పంచ్ పూణెం సురేందర్, సారపాక సర్పంచ్ శివరాం కిషోర్ నాయక్, మాజీ జడ్పీటిసి బట్ట విజయ్ గాంధీ, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువజన ఉపాధ్యక్షులు ఎడమ కంటి సుధాకర్ రెడ్డి, కైపు శ్రీనివాసరెడ్డి, సారెడ్డి అశోక్ రెడ్డి, క్రాంతి రెడ్డి, బోనం నాగిరెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దుణుకు రాము, నాయకులు ఇంగువ రమేష్, బాదం రమేష్ రెడ్డి, దుగ్గెంపూడి శేశిరెడ్డి, ఎడమ కంటి రోషి రెడ్డి, తిరుపతి చంటి, దుగ్గెంపూడి సుశాంత్ రెడ్డి, రహీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాలలో పంచాంగ శ్రవణము

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయంనందు శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా స్వామివారి నావ్నాహిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం స్వామివారికి ఉత్సవాంగ స్నాపణము సాయంత్రం పంచాంగ శ్రవణము అంకురారోపణ హోమము స్వామి వారి తిరువీధి సేవ తదితర కార్యక్రమాలను ఆలయ పండితులు అధికారులు నిర్వహించారు అనేకమంది భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు కార్యక్రమంలో ఆలయ అధికారులు ఆలయ వేద పండితులు శేషం కిరణ్ కుమార్ ఆచార్యులు భార్గవాచార్యులు వెంకటాచార్యులు ఆలయ సిబ్బంది రాము శివ తదితరులు పాల్గొన్నారు.

# తల్లి పాలు తాగి తల్లి రొమ్మునే గుద్దిన తనయుడు

**– కొడుకు నుండి ప్రాణ హాని ఉంది అంటూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు**

**– కఠినంగా శిక్షి ంచాలని గ్రామస్తులు నిరసన..**

**– ముగ్గురు మొనగాళ్ళని కని... బిక్షాటన చేస్తూ జీవన పోరాటం చేస్తున్న 80 ఏళ్ల మాతృ మూర్తి రోదన...**

**– కనికరం చూపని కాకీలు.....**

**చంద్రుగొండ ప్రభాతవార్త:**

కడుపు చించుకొని పుట్టిన కొడుకే కన్నతల్లి పాలిట శాపంగా మారాడు తల్లి రొమ్ము పాలు తాగి అదే తల్లి రొమ్ముపై గుద్దిన తనయుడిని ఈ భూమి మీద ఎక్కడ మీరు ఇంతవరకు చూడలేదు అనుకుంటా సాక్షాత్ ఉగాది తెలుగు సంవత్సరం పండగ రోజునే చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామములో జరిగిన ఈ హృదయ విదారకమైన ఘటన చూసి ఊరంతా కంటతడి పెట్టిన ఘటన గురువారం మండలంలో చోటు చేసుకున్నది.

వివరాల్లోనికి వెళితే ......భద్రాద్రి కొత్తగూడెం జిల్లా... చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామానికి చెందిన పద్దం భూషయ్య రాజమ్మ దంపతులకు నలుగురు సంతానం ముగ్గురు అబ్బాయిలు కాగా ఒక అమ్మాయి జన్మించారు పిల్లలు చిన్నతనంలోనే రాజమ్మ భర్త భూషయ్య మృతి చెందడంతో కుటుంబ భారాన్ని తన భుజాలపై వేసుకొని వారసత్వముగా సంక్రమించిన భూమిని సాగు చేస్తూనే గుట్ట గడ్డి కోసి పిల్లల్ని పెంచి పెద్ద చేసింది అందరూ పెళ్లీడుకు వచ్చారు తమ కష్టాలు తీరి కంటికి రెప్పలా చూసుకుంటారు అని గంపెడ ఆశతో ఎదురుచూసిన రాజమ్మకు విధి ఆడిన ఆటలో ఆ కుటుంబంలో జన్మించిన రెండవ కుమారుడు కిడ్నీ వ్యాధి సమస్యతో మంచం పట్టగా కుమారుడు బాగోగులు చూసుకుంటూనే పెద్ద కుమారుడు తల్లికి తోడుగా ఉంటూ చిన్న తమ్ముడు తో పాటు చెల్లి కి చదువులు నేర్పించారు ముందుగా పెద్ద కుమారుడు పెళ్లి చేసిన రాజమ్మ చిన్న కుమారుడు పెళ్లి .అదేవిధంగా కూతురు కి పెళ్లి చేసి గ్రామంలో అందరికీ ఆదర్శంగా చెప్పుకునేలా మంచి జీవితం గడిపిన రాజమ్మ రాను రాను కుటుంబం లో జరుగుతున్న విభేదాల వల్ల పెద్ద కుమారుడు వేరే ఊర్లో భార్య పిల్లలతో జీవిస్తుండగా చిన్న కుమారుడు అదే గ్రామంలో నివసిస్తున్నాడు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న రెండవ కుమారుడుకు అన్ని తానై రాజమ్మ కూడా అదే గ్రామంలో జీవిస్తుంది ఈ క్రమంలో వారసత్వముగా సంక్రమించిన భూమిని ముగ్గురు పేరున ఒక్కో కుమారుడు కి ఎకరం నర చొప్పున అదేవిధంగా తల్లి రాజమ్మకు కూడా ఎకరం నర చొప్పున గ్రామ పెద్దల సమక్షంలో పంపకాలు జరిగాయి తండ్రి బూషయ్య మృతితో ఉన్న భూమి కి తల్లి రాజమ్మ అక్కు దారినిగా కావడంతో చిన్న కుమారుడు చదువుకున్న తన తెలివితేటలతో తల్లికి మాయమాటలు చెప్పి బ్యాంకుల్లో పంటలపై రుణాలు వస్తాయి అన్న వంకతో కాగితాలు అమ్మినట్లుగా రాయించి తల్లితో సంతకాలు చేయించుకుని దొంగ కాగితాలు చూపిస్తూ భూమి అంత నాదే అంటూ తల్లి తన భూమివైపు రానివ్వకుండా కొన్ని సంవత్సరాల క్రితం మొదలైన వివాదం రోజురోజుకి ముదిరి గ్రామంలో పెద్దలు చెప్పిన వినకుండా పెద్దమనుషులను దూషిస్తూ ఎవరు చెప్పినా వినకపోవడంతో పోలీసులకు రాజమ్మ ఫిర్యాదు చేస్తే కాకిలు ఇది సివిల్ మ్యాటర్ మాకు సంబంధం లేదు అంటూ చిల్లర కోసం కాకిలు కక్కుర్తి పడి కన్నా తల్లి లాంటి ఆ మాతృమూర్తికి ముఖం చాటేస్తూ రోజులు గడుపుతున్నారు దీంతో చిన్న కుమారుడు ఇంటి స్థలం వివాదంలో గురువారం ఉగాది పండగ అని కూడా చూడకుండా తన తల్లిపై పిడుగుద్దుల వర్షం కురిపించాడు దీంతో తల్లి రొమ్ముపై బలంగా గుద్దడంతో రొమ్ము భాగం అంత కమిలిపోయికుప్ప కూలిపోయింది దీంతో చుట్టుప్రక్కల వారు వచ్చి కాపాడడంతో ప్రాణాలతో



రాజమ్మ బయటపడింది గతంలో కూడా పలుమార్లు తల్లి పై దాడి చేయగా రాజమ్మ పళ్ళు కూడా విరిగిపోయాయని తల్లి రాజమ్మ తో పాటు గ్రామస్తులు పలువురు తెలిపారు. రాజమ్మ తన చిన్న కుమారుడు నుండి తనకు ప్రాణహాని ఉంది అని గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలుస్తుంది గ్రామస్తుల సమాచారంతో బెండలపాడు వెళ్లిన ప్రభాతవార్త రాజమ్మని కదిలించగా బోరుణ విలపించింది 80 ఏళ్ల వయసు అని కూడా చూడలేదు కనీసం కన్నా తల్లిని అని కూడా కనికరం లేకుండా ఏ రొమ్ము అయితే పట్టుకొని వాడు పాలు తాగాడు అదే రొమ్ముపై గుద్ది గాయపరిచాడు అంటూ కుమీలి... కుమిలి... ఏడుస్తూ వివరించింది ఉంటానికి సరైన ఇల్లు కూడా లేదు నాతో పాటు మృత్యువుతో పోరాడుతు మంచానికే పరిమితమైన రెండో కుమారుడు పోషణ భారం కావడంతో తను ఆదర్శంగా చెప్పుకున్న గ్రామంలోనే భిక్షాటన చేస్తూ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న కుమారుడిని చాదుకుంటు జీవనం సాగిస్తున్న క్రమంలో ప్రభుత్వం మా బాధను చూసి ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేశారు దాన్ని కూడా కట్టనివ్వకుండా అడ్డుకుంటూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న కుమారుడి గురించి గ్రామ పెద్దలకు చెబితే పెద్ద చిన్న తేడా లేకుండా బూతులు తిడుతూ ఆఖరికి పెద్దమనిషి అని గ్రామ పెద్దగా ఉన్న పెద్ద ఆయన్ని సైతం ఇష్టం వచ్చినట్లు తిట్టడంతో కొంతసేపు ఘర్షణ వాతావరణం జరిగింది. ఈ లోగా పోలీసులు రాగా వారి సమక్షంలోనే గ్రామ పెద్దల్ని తిడుతూ దౌర్జన్యం చేసినాడు కనీసం మా ఇద్దరి ప్రాణాలు ఉన్నంతవరకైనా మా చిన్న కుమారుడు నుండి మమ్మల్ని రక్షి ంచాలని అందరి సమక్షంలో చేతులు జోడించి పోలీసులు వేడుకున్నది.

**– కన్నతల్లి పై పిడుగుద్దుల వర్షం: గ్రామస్తురాలు భానోత్ లక్షి ్మ**



కన్నతల్లి అని కూడా చూడకుండా 80 ఏళ్ల తన తల్లిపై తన చిన్న కుమారుడు పిడుగుద్దుల వర్షం కురిపించాడు చూడలేక ఎవరన్నా అడ్డుకుంటే అమ్మనా బూతులు తిడతాడు ఊరిలో పెద్దమనిషిగా ఉన్న పెద్దాయనైనను సైతం నోటికి వచ్చినట్లు తిడుతున్నాడు తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసిన పోలీసులు అసలే పట్టించుకోవడం లేదు.

**– ముగ్గురు మొనగాళ్లని కన్నా బిక్షాటన చేస్తుంది పాపం: ఎస్.కె అదీమ్ బి**



అందరిలాగనే కడుపునిండా ముగ్గురు మొనగాళ్లని తో పాటు ఒక కూతుర్ని కన్నా కనీసం కడుపునిండా అన్నం లేక ఊరులో భిక్షాటన చేస్తుంది ఇంటి ప్రక్కనే కావడంతో చూడలేక నేను ఎన్నోసార్లు బియ్యంతో పాటు అన్నం పెట్టాను రాజమ్మ నునమ్ముకుని





పదేండ్లగా పైగా మంచానికే పరిమితమైన రెండవ కుమారుడు ను కంటికి రెప్పల తల్లి కాపాడుకుంటుంది కంటికి రెప్పలా కాపాడుకోవలసిన కన్నతల్లిని కష్టాలు పెట్టిన కొడుకు పై ఫిర్యాదు చేస్తే కనీసం పోలీసులు సైతం పట్టించుకోవడం దురదృష్టకరం.

**– ఎన్నిసార్లు రాజమ్మ ఫిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోవడం లేదు: బొర్రా సురేష్**



బెండలపాడు గ్రామంలో రాజమ్మ కు ఆదర్శ మహిళగా ఒకప్పుడు మంచి పేరు ఉంది చిన్నతనంలోనే భర్త మృతి చెందిన సెంటు భూమి కూడా అమ్మకుండా గుట్టగడ్డి కోసి మరి కుటుంబా భారాన్ని మోస్తూ పిల్లలని పెద్ద చేసి పెళ్లిళ్లు చేస్తే కంటికి రెప్పల కాపాడుకోవాల్సిన కన్న కొడుకే కాల యముడు లా మారి కొన్ని సంవత్సరాలుగా కన్నతల్లి పై దాడులు చేస్తున్న కుమారుడుపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు రాజమ్మ చేసిన కనీసం కాకిలు కనికరం చూపడం లేదు మాట్లాడితే సివిల్ మేటర్ అంటూ చిల్లర కోసం కక్కుర్తి పడి పోలీసులు రాజమ్మ ఫిర్యాదుని పట్టించుకోవడంలేదని తెలిపాడుఇదే విషయంపై స్థానిక ఎస్సై శివరామ కృష్ణను వివరణ కోరగారాజమ్మ పిర్యాదు మేరకు కుమారుడు పై కేసు నమోదు చేయడం జరుగుతుంది గతంలో కూడా రెండు మూడుసార్లు కేసులు నమోదయ్యాయి అదేవిధంగా బెండలపాడు గురువారం జరిగిన ఘర్షన్లో ఇరువర్గాలపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.



## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ

**పాల్వంచ టౌన్, మార్చి 19 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ప్రఖండ పరిధిలోని ఇందిరాకాలనీ అనాథ ఆశ్రమంలో పిల్లలకు, వృద్దులకు గురువారం శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ చేయడం జరిగింది. పాల్వంచ మండల పరిధిలోని



కేశవాపురం జగన్నాధపురం లో ఉన్న శ్రీ పెద్దమ్మతల్లి దేవాలయం వద్ద భక్తులకు, ఆలయ సిబ్బందికి ఉగాది పచ్చడి పంపిణీ చేసి అందరికీ పరాభవ నామ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది, ఈ



కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి గడిదేశి వెంకటేశ్వర్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంఘటన కార్యదర్శి గంగాధరి సీత, పాల్వంచ ప్రఖండ అధ్యక్షులు గుగులోత్ లింబా నాయక్, ప్రఖండ ఉపాధ్యక్షులు చల్లా లింగన్న, ప్రఖండ సహ కార్యదర్శి వేములపల్లి ప్రవీణ్, ప్రఖండ బజరంగ్దళ్ సంయోజక్ రామగిరి ప్రసాద్, ప్రఖండ బజరంగ్దళ్ సహ సంయోజక్ నిమ్మల వరుణ్, కేశవపురం దుర్గావాహిని సంయోజిక గుగులోత్ తరుణి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద ముస్లింలకు రంజాన్ తోఫాలు పంపిణి

**పాల్వంచ టౌన్, మార్చి 19 ప్రభాతవార్త:** పాల్వంచ మండల పరిధిలోని కెపి జగన్నాధపురం గ్రామంలో రంజాన్ సందర్భంగా గ్రామంలోనే ముస్లిం సోదరులకు తాండ్ర నారాయణరావు ట్రస్ట్ (టిఎన్ఆర్) ఆధ్వర్యంలో ముస్లింలకు తోఫా పంపిణీ కార్యక్రమం జరిగింది తోఫా పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీరామ్మూర్తి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు దొంతగాని రవి గౌడ్, ధర్మ సోత్ రమేష్. పెనతల ప్రభాకర్ రెడ్డి.. శంకర్. ధర్మసోత్ విజయ్, జాటోత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఏరియా వర్క్ షాప్ ఉద్యోగులకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన రజాక్...

**రుద్రంపూర్, మార్చి 19 ప్రభాతవార్త:** సింగరేణి కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్ ఉద్యోగులను,సూపర్వైజర్లను అధికారులను, అప్రెంటిస్లను, డిఎల్ఆర్ కార్మికులను ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ శ్రీ పరాభవ నామ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగాది తెలుగువారి నూతన సంవత్సర ఆరంభం (చైత్ర శుద్ధ పాడ్యమి), ఇది వసంత ఋతువు రాకను సూచిస్తుందని ఖిఉగాదిఖి అంటే ఖియుగ ఆరంభంఖి అని అర్థం. ఈ రోజు షడ్రుచుల (తీపి, పులుపు, కారం, చేదు, ఉప్పు, వగరు) సమ్మేళనంతో చేసే ఉగాది పచ్చడి, జీవితంలోని కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలని, కొత్త ఆశలతో ముందుకు సాగాలని సందేశాన్ని ఇస్తుంది. శీతాకాలం ముగిసి, ప్రకృతి వసంత ఋతువుతో కొత్త చిగురులు తొడుగుతుంది,ఇది సంతోషానికి సంకేతం, కొత్త సంవత్సరానికి స్వాగతం పలకడం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిట్



కార్యదర్శి ఎండి సత్తార్ పాషా, ఎస్డి యాకుబుద్దీన్, నరేష్, ఖాజా పాషా, కిరణ్ కుమార్, ఎస్ జయరాజు, సముద్రాల శ్రీనివాస్, జీవెల్ శ్రీనివాస్,టిఆర్ఎస్ రాజు, గౌస్ మహమ్మద్, ఎస్కే. అథహర్, జె చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, అల్తాఫ్, గుమ్మడి మురళి, గుమ్మడి వీరయ్,బండి సంపత్, కిషన్, బెల్లంకొండ, సలిగంటి శ్రీనివాస్, రెడ్డి బాలరాజు, రాజయ్య, రెడ్డి, దుర్గ ప్రసాద్, కళ్యాణ్, రమేష్, ముజాహిర్, అనూష, వాసంతిక, ఉమా స్పందన, రమణ, మాన్విత, నాయకులు, కార్యకర్తలు, డీలర్ కార్మికులు మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

## సాయి బాబా ఆలయంలో పూజలు

### - అన్నదానం చేసిన సర్పంచ్ కళ్యాణి...

**రుద్రంపూర్, మార్చి 19 ప్రభాతవార్త:** తెలుగు వారి నూతన సంవత్సరం ఉగాది శ్రీ పరాభవనామ సంవత్సరం సందర్భంగా కార్మిక ప్రాంతమైన గౌతమ్ పూర్ లో ఉన్న శ్రీ షిరిడి నాగ సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి. సర్పంచ్ కళ్యాణి దంపతులు పాల్గొని పూజలు చేసారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. సర్పంచ్ కళ్యాణి దంపతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



ఉగాదిని పురస్కరించుకొని అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## సాయిబాబా ఆలయంలో ఉగాది వేడుకలు

### - 108 లీటర్లతో పాలాభిషేకం...

**పాల్వంచ టౌన్, మార్చి 19 ప్రభాతవార్త:** పాల్వంచ షిరిడి సాయిబాబా మందిరంలో ఉగాది పండగ సందర్భంగా ఆలయంలో ప్రత్యేకంగా పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రోహిత్ శర్మ మాట్లాడుతూ... గురువారం తెల్లవారుజాము నుంచి ఆలయంలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించి, సాయిబాబాకు 108 లీటర్లతో పాలాభిషేకం నిర్వహించామని తెలిపారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎరుకల



వెంకటేశ్వర్లు, మరియు కమిటీ సభ్యులు వల్లపు యాకయ్య, మిరియాల కమలాకర్, బంగారు శ్యామ్, వలసాల సాయి, ప్రసాద్, దొంతర పోయిన అశోక్, కొత్త వెంకట్ రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా సూపర్ డూపర్ హిట్ సంబురాలు...

**పాల్వంచ టౌన్, మార్చి 19 ప్రభాతవార్త:** ఉగాది సందర్భంగా గురువారం విడుదలైన పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా సూపర్ డూపర్ హిట్ అయిన సందర్భంగా ఖాసిం పాల్వంచ మెగా ఫాన్స్ అధ్యక్షులు ఆధ్వర్యంలో స్థానిక శాంతి థియేటర్ నందు కేక్ కట్ చేసి మెగా అభిమానులు సంబరాలు



జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖాసిం మాట్లాడుతూ సినిమా చాలా అద్భుతంగా ఉందని ఉగాది పండుగ రోజున ఈ సినిమా రికార్డులు సృష్టించిందని చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మం దేవా గౌడ్ నాగరాజు భాషా బాలాజీ సాయి తేజ సిద్ధు సాయి చందు మోలా భాను మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణి ప్రధాన వైద్యశాలలో ఉగాది వేడుకలు

### - పాల్గొన్న చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్

**కొత్తగూడెం టౌన్, మార్చి 19 ప్రభాతవార్త:**



సింగరేణి ప్రధాన వైద్యశాలలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్, నిర్మల రాజ్ కిరణ్ హాజరయ్యారు. అదేవిధంగా డాక్టర్ నాగరాజు, డాక్టర్ మాలతి, ప్రధాన వైద్యశాలలో సేవలందిస్తున్న ఇతర వైద్యులు, ఫార్మసిస్టులు, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఎక్స్ రే టెక్నీషియన్లు, వార్డ్ అసిస్టెంట్లు, మినిస్ట్రియల్ సిబ్బంది, కాంట్రాక్ట్ వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అర్చకులు ఎం.వి.కె. శర్మ పంచాంగ శ్రవణం నిర్వహించారు. అనంతరం సీఎంఓ మాట్లాడుతూ... ఉగాది పండుగ ప్రత్యేకతను, షడ్రుచుల ప్రాముఖ్యతను వివరించారు. అలాగే, ఈ సంవత్సరం మొత్తం వైద్యశాలలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి రోగుల పట్ల మరింత శ్రద్ధతో, బాధ్యతతో సేవలందిస్తూ, కార్మికులకు ఉత్తమ వైద్య సేవలు అందించాలని, వారి ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని సూచించారు.

## ఈద్గాల వద్ద ఏర్పాట్లు...

### - ఏరియా జి.ఎం, సర్పంచ్కు ధన్యవాదాలు తెలిపిన ముస్లింలు

**రుద్రంపూర్, మార్చి 19 ప్రభాత వార్త:**



ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ గురువారం సాయంత్రం తో ముగియనున్న నేపథ్యంలో శవ్వాల్ మొదటి రోజు జరుపుకునే ఈద్-ఉల్ ఫితర్(రంజాన్) నమాజ్ను ఈద్గాల్లో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. రుద్రంపూర్ పరిధిలోని ఎర్రగడ్డ వద్ద ఉన్న ఈద్గాకు రుద్రంపూర్, గౌతంపూర్, ధన్బాద్ పంచాయతీలకు చెందిన ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో వచ్చి నమాజ్ నిర్వహించుకుంటారు. అయితే ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ఈద్గాలో ఉన్న మట్టి కొట్టుకుపోయి గుంతలు పడటంతో నమాజ్ నిర్వహణకు ఇబ్బందులు తలెత్తాయి. ఈ విషయాన్ని సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శాలెం రాజు, ఎస్.ఓ. టు జి.ఎం జి.వి. కోటిరెడ్డి దృష్టికి ముస్లిం సోదరులు తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి ఈద్గాలో మట్టి వేయించి స్థలాన్ని సర్దుబాటు చేయించారు. అదే విధంగా రుద్రంపూర్ పంచాయతీ సర్పంచ్ భానోత్ కేస్లీ, ఉప సర్పంచ్ తోటరాజు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందితో గత వారం రోజులుగా ఈద్గాకు వెళ్లే మార్గంలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు, ఈద్గా పరిసరాలను పంచాయతీ బ్లేడ్ ట్రాక్టర్తో చదును చేసి శుభపరిచే పనులు చేపట్టారు. దీంతో ఈద్ నమాజ్ నిర్వహణకు అనుకూల వాతావరణం ఏర్పడిందని రుద్రంపూర్, గౌతంపూర్, ధన్బాద్ పంచాయతీలకు చెందిన ముస్లిం సోదరులు తెలిపారు. తమ సమస్యను వెంటనే పరిష్కరించిన సింగరేణి కొత్తగూడెం ఏరియా జి.ఎం ఎం. సాలెం రాజు, ఎస్.ఓ. టు జి.ఎం జి.వి. కోటిరెడ్డి, రుద్రంపూర్ సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు పాలక మండల సభ్యులకు వారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# జిల్లాలో ఐదు కీలక మార్గాల విస్తరణకు రూ.594 కోట్ల నిధులు మంజూరు

**- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రత్యేక కృషితో రహదారులకు నిధులు**

**- నాలుగు వరుసల రోడ్లుగా ఆధునికీకరణ**

**- ఖమ్మం, మధిర, వైరా నియోజకవర్గాల రహదారులకు మహర్దశ**



**మధిర మార్చి 19 ప్రభాతవార్త:**
ఖమ్మం జిల్లా వాసుల దశాబ్దాల కల నెరవేరబోతోంది. జిల్లా రవాణా వ్యవస్థలో సరికొత్త అధ్యాయం మొదలుకానుంది. మారుమూల గ్రామాల నుంచి పట్టణాలకు రహదారులను ఆధునికరణతోపాటు నాలుగు లైన్ల తో విస్తరించేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక కృషితో రూ.595 కోట్లు మంజూరయ్యాయి. జిల్లా సమగ్రాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన డిప్యూటీ సీఎం ఖమ్మం జిల్లా కేంద్రం నుండి అంతరాష్ట్ర సరిహద్దు గాగల జాతీయ రహదారులకు అనుసంధానంగా ఈ రహదారుల నిర్మాణం కొనసాగనుండడంతో అన్ని వర్గాల ప్రజల నుండి హర్షాతిరేకాలు వ్యక్తం అవ్వుతున్నాయి. ఎన్నో ఏళ్లగా ఈ ప్రాంతాల ప్రజలు ఆకాంక్షి ంచిన రీతిలో ఉగాది పర్వదినం నాడు జిల్లాలోని ఐదు ప్రధాన రహదారుల విస్తరణకు (జీవో ఎంఎస్ 15 /1603 2026) ఏకంగా రూ.594 కోట్ల భారీ నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది.హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (బీతిలీ) పద్ధతిలో ఖమ్మం వైరా మధిర నియోజకవర్గాల పరిధిలోని రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడంలో ఆయన పాత్ర కీలకం.ఈ నిధులతో కీలక మార్గాలను నాలుగు వరుసల రహదారులుగా అభివృద్ధి చేయనున్నారు.

**- నిధులు మంజూరైన రహదారులు ఇవే**

వైరా నుండి జగ్గయ్యపేట వరకు హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిని కలుపుతూ నాలుగు వరుసల రహదారిగా విస్తరణ చేయనున్నారు.ఈ రహదారి మొత్తం 25.2 కిలోమీటర్ల రహదారి విస్తరణకు రూ.151.20 కోట్ల నిధుల మంజూరయ్యాయి.ఈ రహదారిలోజగ్గయ్యపేట, బోనకల్ , రావినూతల, ముజఫర్ నగర్, జానకీపురం, పెద్దబీరవల్లి, పాలడుగు, సీతానగరం, గొల్లపూడి, రెబ్బవరం, తాటిపూడి, జింకల తాండా. సోమవరం మీదుగా వైరా వరకు నిర్మాణం జరుగుతుంది.మధిర నుంచి తూటికుంట్ల వరకు నాలుగు వరుసల రహదారిగా విస్తరణ.ఈ రహదారి మొత్తం 13.50 కిలోమీటర్ల మేర రహదారి విస్తరణకు రూ. 81 కోట్ల నిధుల మంజూరయ్యాయి. ఈరహదారిలో మధిర, జిలుగుమాడు, ఆత్కూరు, కిష్టాపురం, సిరిపురం, కలకోట, బ్రాహ్మణపల్లి మీదుగా తూటికుంట్ల వరకు విస్తరణ చేపట్టనున్నారు. మధిర నుంచి ఎర్రుపాలెం వరకుమొత్తం 18.40 కిలోమీటర్ల మేర రహదారి విస్తరణ పనులకు రూ.110.40 కోట్ల నిధులు మంజూరయ్యాయి.నాలుగు వరుసల రహదారి విస్తరణ. మధిర, ఎల్లెందులపాడు, దెందుకూరు, మీనవోలు మీదుగా ఎర్రుపాలెం వరకు రహదారి విస్తరణ పనులు చేపట్టనున్నారు. ఖమ్మం నుంచి బోనకల్ వరకు28.03 కిలోమీటర్ల మేర రహదారి విస్తరణకు రూ.157.23 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఖమ్మం, కొత్తూరు, దంసలాపురం, గాంధీనగరం, రామకృష్ణాపురం, పందిళ్లపల్లి, జగన్నాథపురం, నాగులవంచ, ముష్టికుంట్ల మీదుగా బోనకల్ వరకు రహదారి నాలుగు లైన్లుగా విస్తరణ చేయనున్నారు. బోనకల్ఆళ్లపాడు, రాయన్నపేట వంగవీడు వరకు నాలుగు వరుసల రహదారి విస్తరణ. బోనకల్, ఆళ్లపాడు, రాయన్న పేట మీదుగా వంగవీడు వరకు రహదారి విస్తరణ. మొత్తంగా 15.72 కిలోమీటర్ల మేర రహదారికి విస్తరణకు రూ.94.32 కోట్ల నిధుల మంజూరు అయ్యాయి.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి నుంచే జిల్లా అభివృద్ధిపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. ఈ రహదారుల వగ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు సౌకర్యవంతమైన రాకపోకలను కల్పించడం, వ్యవసాయ ఉత్పత్తుల రవాణాను సులభతరం చేయడం లక్ష ్యంగా ఈ రహదారుల విస్తరణను ప్రభుత్వం చేపడుతోంది. ఈ రదారుల విస్తరణ వల్ల ఖమ్మం, వైరా, మధిర నియోజకవర్గంలో కనెక్టివిటీ పెరగండతో పాటు స్థానికంగా ఆర్థిక వ్యవస్థకు ఊతం లభించనుంది. రవాణా ఖర్చులు తగ్గడంతో రైతులు, వ్యాపారులకు ప్రయోజనం చేకూరనుంది.

## స్విమ్మర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక...



**మధిర, మార్చి 19 ప్రభాతవార్త:**
మధిర సిమ్మర్స్ అసోసియేషన్ నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. శాశ్వత అధ్యక్షుడిగా జంగా నరసింహారెడ్డిని తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా భూసా కోటేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నర్సిరెడ్డి మాట్లాడుతూ, దిశబ్ద కాలం గా స్విమ్మింగ్ అసోసియేషన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు యువతీ యువకులకు ప్రత్యేక శిక్షణను ఇవ్వడం ద్వారా అంతరాష్ట్ర స్థాయిలో జరుగుతున్న ఈత పోటీలలో పాల్గొని పతకాలు పొందేందుకు కృషి చేయడం జరిగిందన్నారు. అలాగే సామాజిక కార్యక్రమాలతో పాటు సభ్యుల సంక్షేమం పై దృష్టి సారించి సమన్వయంతో సంఘటితంగా అసోసియేషన్ నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నామని అన్నారు. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా అసోసియేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ప్రభుత్వం పోలీస్ శాఖ విద్యాశాఖ నిర్వహించే చైతన్య అవగాహన కార్యక్రమాలలో తమ వంతు బాధ్యత నిర్వహించేందుకు సభ్యులందరి సహకారంతో కృషి చేయడం జరుగుతుందన్నారు. వేసవి కాలంలో విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేకంగా ఈతలో తర్ఫీదును ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ఎక్కువ మంది విద్యార్థులు ఉపయోగించుకునేలా కృషి చేస్తామని తెలిపారు. పట్టణంలోని అన్ని వర్గాల కు చెందినవారు అసోసియేషన్ లో ఉండడం ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతం చేసేందుకు మరింత ప్రణాళికతో ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్విమ్మర్ష్ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా కమిటీ లో వేమిరెడ్డి మిర్యాలకు చోటు





**మధిర మార్చి 19 ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ లో మధిర నియోజకవర్గ పరిధిలోని పలువురు సీనియర్ నాయకులకు అవకాశం కల్పించారు. ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఉన్న వేమిరెడ్డి సుధాకర్ రెడ్డికి జిల్లా ఉపాధ్యక్షులుగా, మధిర మండలం కు చెందిన ఇరువురు మాజీ సర్పంచులు పులిబండ్ల చిట్టిబాబు ప్రధాన కార్యదర్శిగా మధిర పట్టణ అధ్యక్షులు గా ఉన్న మిరియాల రమణ గుప్తకు కార్యదర్శిగా మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు కు జిల్లా అధికార ప్రతినిధిగా అవకాశం కల్పించారు. కాంగ్రెస్ పార్టీ సంస్థగత ఎన్నికలలో భాగంగా ఏఐసిసి పిలుపుమేరకు పిసిసి అన్ని జిల్లా కమిటీలను ప్రకటించింది. త్వరలోనే మండలాలు పట్టణాల కమిటీల కూర్పు పూర్తి చేయడంతో పాటు ప్రకటించే అవకాశం ఉన్నట్లు సమాచారం. సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీ లో మండలాలు పట్టణాల అధ్యక్షులు అనుబంధ సంఘాల అధ్యక్షుల కు సంబంధించి మార్పులు లేకుండా కొనసాగుతూ ఉండడం తెలిసిందే. ప్రస్తుతం మార్పు చేర్పులతో పాటు పార్టీ కోసం పనిచేస్తున్న గ్రామస్థాయి మండల స్థాయి నాయకులకు సామాజిక వర్గాల ప్రాతిపదికన ప్రస్తుతం ప్రకటించబోయే కొత్త మండల కమిటీలలో ప్రాధాన్యతను కల్పించేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆశావాహుల ఆలోచనల మేరకు వారి ప్రగతి నివేదికల ఆధారంగా జాబితా సిద్ధం చేసినట్లు తెలిసింది.

## కమ్మ సేవాసమితి ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

**పెనుబల్లి, మార్చి 19, ప్రభాతవార్త:**
ఉగాది సందర్భంగా కాకతీయ కమ్మ సేవాసమితి ఆధ్వర్యంలో గురువారం నూతన క్యాలెండర్ ను ఏఎంసీ చైర్మన్ నీరజ, సత్తుపల్లి నగర పంచాయతీ ఉపాధ్యక్షురాలు బొంతు సుమలత, వి ఎం బంజర్ గ్రామపంచాయతీ తాళ్లూరు రవి క్యాలెండర్ ఆవిష్కరించారు. నూతన సంవత్సర సందర్భంగా కేలండర్ ను ఏర్పాటు చేయించిన మండల క్రమ సేవా సమితికి అభినందనలు తెలిపారు. మండలంలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాల తోపాటు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు పరిష్కార దిశగా సేవా సమితి పయనించాలని ఈ సందర్భంగా ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో అనుమోలు సాంబశివరావు, బెల్లంకొండ శ్రీనివాసరావు, చీకటి రామారావు, చింతనిపు సత్యనారాయణ, లగడపాటి శ్రీనివాసరావు, బెల్లంకొండ చలపతి, గరిమళ్ళ వెంకటేశ్వరరావు, మందడపు అశోక్ కుమార్, గోగినేని రమేష్, ముత్తుం సత్యనారాయణ, మోరంపూడి మధు పాల్గొన్నారు.




## జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడుగా వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి



**మార్చి 19. ప్రభాతవార్త ఎర్రుపాలెం:**
ఎర్రుపాలెం ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాజుల దేవరపాడు గ్రామానికి చెందిన వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ మేరకు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. దాదాపుగా 13 సంవత్సరాలుగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేస్తూ, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి నమ్మిన బంటుగా ఉండి మండలంలో పార్టీ అభివృద్ధికి సుధాకర్ రెడ్డి కృషి చేశారు. సుధాకర్ రెడ్డి పనిచేసిన కాలంలో బట్టి విక్రమార్క అసెంబ్లీ ఎన్నికలలో ప్రతి ఎన్నికల్లో ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీ వచ్చేందుకు ఎనలేని కృషి చేశారు., నీతి, నిజాయితీ తో, కష్టపడి పనిచేసే కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ గుర్తింపునిస్తూ అండగా ఉంటుందనటానికి నిదర్శనం. అత్యంత సౌమ్యుడిగా ఉంటూ మండలంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను ఒక తాటిపై నడిపించిన యోధుడిగా సుధాకర్ రెడ్డి గుర్తింపు పొందారు. 2006లో రాజుల దేవరపాడు సర్పంచ్ గా, పనిచేసి ప్రజల మన్నలు పొందారు. పార్టీకి ఆయన చేసిన కృషికి గుర్తింపుగా జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి , మరియు, ఖమ్మం జిల్లా మంత్రులకు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడికి, కృత కృతజ్ఞతలు తెలిపారు.

## మాటూరు పేటలో ఘనంగా ఉగాది ఉత్సవాలు

**- భక్తిశ్రద్ధలతో ఉగాది వేడుకలు**

**మధిర మార్చి 19 ప్రభాతవార్త :**
తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం మండలంలో పలు దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయ ఆచార వ్యవహారాలకు అనుగుణంగా ఉగాది పర్వదినం రోజు ఉగాది పచ్చడి పంచాంగ శ్రవణం ఇష్టదేవతల దర్శనం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. మండల పరిధిలోనిమాటూరు పేట గ్రామంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన ఉగాది ఉత్సవ కార్యక్రమాలు ఘనంగా కొనసాగాయి. ముందుగా సర్పంచ్ చిలువేరు పూర్ణమ్మ, గ్రామ పెద్దలు, నిర్వహణ కమిటీ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలనం చేసి ఉగాది ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం శీలం సూరిబాబు రెడ్డి కళావేదిక నందు సాంస్కృతిక, సాంఘిక కార్యక్రమాలతో గ్రామస్తులను కళాకారులు అలరింప చేశారు. ఏకపాత్రాభినయం, పౌరాణిక నాటకాలతో కళాకారులు రంజింపజేశారు. ఆర్కెస్ట్రా, సంగీత విభావరి ఈ కార్యక్రమంలో కళ ప్రియులను ఆకట్టుకున్నాయి. గ్రామంతో పాటు పరిసర గ్రామాల నుండి వచ్చిన వారికి ఉగాది షడ్రుచులు రుచి చూపడంతో పాటు అల్పాహారం విందును ఏర్పాటు చేయడం జరిగింది. కళలకు సాంప్రదాయాలకు నేలువుగా భక్తిశ్రద్ధలను మేలవించి ఉగాది పర్వదినాన్ని మధిర ప్రాంతంలో నిర్వహించుకోవడం జరుగుతుంది. ఈ పరంపరను కొనసాగించే దిశగా పలు ఆలయాల్లో వైదిక కార్యక్రమాలు కొనసాగగా, మాటూరు పేటలో కలలకు సంప్రదాయాలను జోడించి నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సవాల నడుమ గ్రామస్తులందరూ నిర్వహించుకోవడం గొప్ప అనుభూతిగా మిగిలిందని కార్యక్రమాలకు వివిధ ప్రాంతాల నుండి హాజరైన పలువురు అతిథులు పేర్కొన్నారు.




## కుల మతాలకతీతంగా... మత సామరస్యానికి ప్రతీక రంజాన్...

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, మార్చి 19 ప్రభాతవార్త:**





కుల,మతాల కతీతంగా మత సామరస్యానికి ప్రతీకగా ముస్లింలు నెల రోజుల పాటు ఆచరించే రంజాన్ ఉపవాస దీక్షలు ఎంతో పవిత్రమైనవి అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రంజాన్ ఉపవాస దీక్షలు సందర్భంగా పాల్వంచ నటరాజ్ సెంటర్ లోని జామే మజీద్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు కొత్వాల ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్లింలతో కలిసి ప్రార్ధనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... సమాజంలోని ప్రతి ఒక్కరూ స్నేహభావంతో, సోదర భావంతో మెలగాలని అన్నారు. అన్నీ మతాల సారాంశం ఒక్కటేననీ, మానవత్వంతో అందరికీ సహాయ పడాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో జామే మజీద్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ ఫయాజిల్ హాసన్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఇబ్రహిం ఖురేషి, కోశాధికారి ఎస్. కె మీరాసాహెబ్, మహ్మద్ మస్తాన్ ఖురేషి, ఖాజామియా కార్పొరేటర్ లు బాలు నాయక్, ధర్మాసోత్ నరేష్, దంతేబోయిన నరేష్, ఐఎన్టీయూసీ నాయకులు జలీల్, పాల్వంచ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల రంగారావు, కాంగ్రెస్ నాయకులు యర్రంశెట్టి ముత్తయ్య, మహిపతి రామలింగం, వై. వెంకటేశ్వర్లు, సాధం రామకృష్ణ, బద్ది కిషోర్, చింతా నాగరాజు, మదార్, కరీం,మాలోత్, కోటి నాయక్, చాంద్ పాషా, బాషా, బొందిలి శేషగిరి, చిన్న పందు తదితరులు పాల్గొన్నారు.

## మేయర్‌కి ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఆటో వర్కర్ యూనియన్ (ఏఐటీయూసీ)

**కొత్తగూడెం టౌన్, మార్చి 19 ప్రభాతవార్త:**



కొత్తగూడెం ఆటో వర్కర్స్ యూనియన్ సభ్యులు రాష్ట్ర సహాయ కార్యదర్శి బత్తుల సత్యనారాయణ ఆధ్వర్యంలో కొత్తగూడెం తొలి మేయర్ మూడ్ గణేష్ ని గురువారం ఆయన చాంబర్లో కలిసి ఉగాది పర్వదినం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మర్రి కృష్ణ సహాయ కార్యదర్శి బాబు జాని ఖాన్, పట్టణ కార్యదర్శి పాషా, పోస్ట్ ఆఫీస్ అడ్డా అధ్యక్షులు మంద శ్రీనివాస్, రామవరం అడ్డా ప్రచార కార్యదర్శి కనకరాజు, మంగపేట అధ్యక్షులు మోహన్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మేయర్ కి ఆటో డ్రైవర్లు తరఫున పలు విషయాలలో సహకారం అందించాలని, ముఖ్యంగా త్వరలో కార్పొరేషన్ లోన్ల విషయంలో ఆటో సోదరులకు సానుకూలంగా స్పందించాలని, అలాగే బస్టాండ్ , పోస్ట్ ఆఫీస్ ఆటో అడ్డాలలో వీధిలైట్లు ఏర్పాటు చేయించాలని విన్నవించుకున్నారు.

## రంజాన్ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగు నింపాలి...

**- ఏరియా వర్క్ షాప్ డీజీఎం క్రిష్టఫర్**

**కొత్తగూడెం టౌన్, మార్చి 19 ప్రభాతవార్త:**

పవిత్ర రంజాన్ ఖురాన్ అవతరించిన మాసంలో ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగు నింపాలని ఏరియా వర్క్ షాప్ డీజీఎం క్రిష్టఫర్ అన్నారు. రామవరం జామియా మజీద్ ఇంతే జామియా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో సింగరేణి కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్ డీజీఎం జై కిష్టఫర్, ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, వర్క్ షాప్ ఇంజనీర్స్ బి. శంకర్,టి.అనిల్ ఏ ఉపేందర్ బాబు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రంజాన్ (రమదాన్) ముఖ్య సందేశం ఆధ్యాత్మికత, స్వయం నియంత్రణ, దయ, ఐక్యత. ఉపవాసం ద్వారా పేదల ఆకలిని అర్థం చేసుకోవడం, ఖురాన్ పఠనం ద్వారా దేవునికి దగ్గరవ్వడం, క్షమాపణ కోరడం, దానధర్మాలు (జకాత్) చేయడం ద్వారా సమాజంలో సోదరభావాన్ని పెంపొందించడం ఈ పవిత్ర మాసం యొక్క ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. రంజాన్ మాసంలో దానధర్మాలు చేయడం చాలా ముఖ్యం, సమాజంలో ఉన్న పేదవారికి సహాయం చేయడం, కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడం ద్వారా ఐక్యతను చాటుకుంటారన్నారు. దేవునితో అనుబంధం పవిత్ర ఖురాన్ అవతరించిన నెల కాబట్టి, ఈ నెలలో ప్రార్థనలు (తారావి నమాజ్ ), ఖురాన్ పఠనం, మరియు దేవుణ్ణి స్మరించడం ద్వారా దైవ సాన్నిధ్యాన్ని పొందుతారని, క్షమాపణ, సద్గుణాలు,ఈ నెలలో అల్లాహ్ క్షమాపణలు ప్రసాదిస్తాడని నమ్మకం. క్రమశిక్షణ, సహనం, దయ వంటి సద్గుణాలను అలవర్చుకోవడానికి ఇది ఒక సువర్ణావకాశం,సంక్షి ప్తంగా,



రంజాన్ అనేది ఒక వ్యక్తి తనను తాను శుద్ధి చేసుకుని, మానవాళికి సేవ చేసేలా ప్రేరేపించే ఆధ్యాత్మిక శిక్షణా కాలమే ఈ 30 రోజుల ఉపవాసం అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జామియా మస్జిద్ అధ్యక్షులు ఎస్.కె.ఖమర్, మాజీ అధ్యక్షులు ఎండి సత్తార్ పాషా, హుస్సేన్ ఖురేషి, ఎండి మజీద్, మున్వర్, జానీ, మహమ్మద్ గౌస్, అస్లాం, కరీం పాష, షౌకద్ భాయ్,జానిమియా, కమిటీ సభ్యులు ఉపవాస దీక్షలో ఉన్న ప్రతి ఒక్కరూ ఇఫ్తార్ పార్టీలో పాల్గొనడం జరిగింది.


## ఇందిరమ్మ ఇంటి పథకంతో పేదల సొంతింటికల సాకారం

**- గృహప్రవేశ ఉత్సవంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన సాబీర్ పాషా**

**కొత్తగూడెం టౌన్, మార్చి 19 ప్రభాతవార్త:**



పేదల సొంతింటి కల సాకారం కావడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతోందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని చాతకొండ గ్రామపంచాయతీ డ్రైవర్స్ కాలనీలోని షేక్ సాహేరా నిర్మించుకున్న ఇందిరమ్మ పథకం గృహప్రవేశ కార్యక్రమంలో సర్పంచ్ వజ్జ ఈశ్వరమ్మ, ఉప సర్పంచ్ మంద గాబ్రియేలులతో కలిసి గురువారం అయన పాల్గొని లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ... ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా సాగుతోందనిత్వరలో రెండో దఫా ఇండ్లు మంజూరుకానున్నాయని తెలిపారు. గృహ నిర్మాణాల్లో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించి, లబ్ధిదారులకు అందాల్సిన బిల్లుల చెల్లింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను కోరారు. పెండింగ్‌లో ఉన్న ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసేలా పేదలను ప్రోత్సహించాలని, నిరుపేదల ఆత్మగౌరవ ప్రతీక అయిన ఈ పథకం సజావుగా సాగేలా చూడాలని సూచించారు. శాసనసభ సభ్యులు కూనంనేని సూచనలు, సలహాలతో ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా యంత్రాంగం నిరంతరం కృషి చేయాలని ఆయన సూచించారు. గృహప్రవేశ మహోత్సవ కార్యక్రమంలో సర్పంచి వజ్జా ఈశ్వరమ్మ, ఉప సర్పంచ్ మందా గాబ్రియేల్, స్థానిక నాయకులు మల్లు జ్యోతిబసు, మంద నిర్మల, షబానా, సాయి, సోని, సఫీనా, రజియా తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## మంత్రి పొంగులేటి క్యాంపు ఆఫీసులో ఉగాది వేడుకలు...

**చుంచుపల్లి, మార్చి 19 ప్రభాతవార్త:**



ఉగాది పండుగ వేడుకలు రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పరాభవ నామ సంవత్స రఉగాది పురస్కరించుకొని గురువారం చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... నాయకులు, కార్యకర్తలు నూతన ఉత్సాహంతో పని చేయాలన్నారు. ప్రజలకు తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రజలకు అందేలా చూడాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్య క్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్ర శేఖర్ రావు, నాయకులు ఆళ్ల మురళి, నాగేంద్ర త్రివేది, మండే హనుమంత రావు, జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న, గ్రామాల సర్పంచులు, కార్పొరేటర్లు, నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి దేవాలయంలో కొత్వాల దంపతుల పూజలు...

**పాల్వంచ టౌన్, మార్చి 19 ప్రభాతవార్త:**



తెలంగాణా రాష్ట్ర ప్రజల ముఖ్యమైన పండుగ, తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం సందర్భంగా ప్రసిద్ధి చెందిన పెద్దమ్మతల్లి దేవాలయంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి పాత పాల్వంచ 46 వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు పూజలు చేశారు. పాల్వంచ మండలం పరిధిలోని శ్రీ కనకదుర్గ దేవాలయము (పెద్దమ్మ గుడి) నందు జరిగే శ్రీదేవి వసంత నవరాత్రి మహోత్సవాల సందర్భంగా గురువారం జరిగిన పూజల్లో కొత్వాల దంపతులు పాల్గొన్నారు.

**- కొత్వాల దంపతులకు సన్మానం....**

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పాత పాల్వంచ 46 వ డివిజన్ కార్పొరేటర్ గా ఎన్నికై మొదటి సారి పెద్దమ్మ గుడిలో పూజలకు వచ్చిన కొత్వాల విమలాదేవి, శ్రీనివాసరావు లను కేశవాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, ప్రజలు వారికి స్వాగతం పలికి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, పెద్దమ్మ గుడి డైరెక్టర్లు చౌగాని పాపారావు, ధర్మరాజుల నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు గంధం నరసింహారావు, గంధం సతీష్, బండి ఉదయ్, రావుల రాజేష్ అడపా నవీన్, దుగ్గి రాశి సతీష్, సూర్య గుజ్జల రాము,పిల్లికళ్ళ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది వేడుకలు

**ప్రభాతవార్త, కల్చరల్, ఖమ్మం మార్చి 19:**

శ్రీ పరాభవ నామ తెలుగు నూతన సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. స్థానిక స్వర్ణ భారతి కల్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిశ్రద్ధలతో సాగింది. కార్యక్రమానికి హాజరైన సభ్యులు, కుటుంబ సభ్యులు ఉగాది పర్వదినానికి సంబంధించిన ప్రత్యేకతను ఆనందంగా ఆస్వాదించారు. ఈ సందర్భంగా పండితులు రాజశేఖర్ సిద్ధాంతి ప్రత్యేక పూజలు నిర్వహించి, దేవతలకు నైవేద్యాలు సమర్పించారు. సంఘం అధ్యక్షుడు కొల్లు రఘు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చావా రాము దంపతులు పూజా కార్యక్రమాలను నిర్వహించి, సమాజ శ్రేయస్సు, ఐక్యత కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం నిర్వహించిన పంచాంగ శ్రవణం కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. పండితులు కొత్త సంవత్సర ఫలితాలను వివరిస్తూ, ప్రజలకు శుభ సూచనలు అందించారు. కార్యక్రమం అనంతరం సభ్యుల మధ్య ఉగాది పచ్చడి పంపిణీ చేసి, పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ వేడుకలు సంఘం ఐక్యతను మరింత బలోపేతం చేయడంతో పాటు, సంప్రదాయాలను కొత్త తరాలకు పరిచయం చేసే



వేదికగా నిలిచాయి. ఈ వేడుకల్లో సంఘం పెద్దలు సున్నా మాధవరావు, వేజెళ్ల సురేష్, కృష్ణయ్య, శరత్, కృష్ణమూర్తి పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు. అలాగే సంఘ ఉపాధ్యక్షురాలు కర్నాటి రమాదేవి, సహాయ కార్యదర్శి వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మలకుమారి, కార్యవర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, తుమ్మలపల్లి నాగేశ్వరరావు, నల్లమల ఆనంద్, మేదరమెట్ల స్వరూప రాణి, పోతినేని భూమేశ్వరరావు, కోలేటి నవీన్, నంబూరి ప్రసాద్, తాళ్ళూరి మురళీకృష్ణ, బండి రవి కుమార్, బత్తినేని ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# గుంటు మల్లేశ్వర స్వామి గుడిలో ఘనంగా పంచాంగ శ్రవణం, ఉగాది వేడుకలు

**ప్రభాతవార్త కల్చరల్, ఖమ్మం మార్చి 19:**

శ్రీ పరాభవ నామ తెలుగు నూతన సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గుంటు మల్లేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో గురువారం నాడు ఘనంగా పంచాంగ శ్రవణం నిర్వహించి భక్తులందరికీ వేద మంత్రోత్సవ మధ్య రాశి ఫలాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం భక్తులందరికీ విశేషంగా ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో దేవాలయం ఈవో. చుండూరి రామ కోటేశ్వరరావు, వేద పండితులు దామలూరి కృష్ణ శర్మ, వీరభద్ర శర్మ, మరియు భక్త బృందం పాల్గొన్నారు.



## జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీని ప్రకటించిన టీపిసిసి

**- జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎంపిక పట్ల అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ హర్షం**

**ఖమ్మం మార్చి 19, ప్రభాతవార్త:**

ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సూచన మేరకు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించిన నూతన కాంగ్రెస్ కమిటీ లో పదవులు దక్కిన ప్రతి ఒక్కరికీ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజాస్వామ్య పునాదులపై పటిష్టమైన నిర్మాణంతో గత 140 ఏళ్లుగా దేశానికి సేవ చేస్తున్న అఖిల భారత కాంగ్రెస్ పార్టీలో సంఘటన్ సృజన్ అభియాన్ లో భాగంగా అత్యంత కీలకమైన డీసీసీ కార్యవర్గం ప్రకటన చేయడం జరిగిందని, అందులో భాగంగా జిల్లా నుండి 79 మందికి అవకాశం దక్కిందని అన్నారు. అందులో ఓసీ కేటగిరి నుండి 31 మంది, బీసీ కేటగిరి నుండి 20 మంది, ఎస్సీ కేటగిరి నుండి11 మంది, ఎస్టీ నుండి 9 మంది,ముస్లిం మైనార్టీ నుండి 8 మందిని నియమించడం జరిగిందని అన్నారు.ఇంతకాలం కాంగ్రెస్ పార్టీలో అంకిత భావంతో. క్రియాశీలకంగా చేసిన సేవలకు గుర్తింపుగా ఈ పదవులు లభించాయని, ఇక నుండి కూడా పార్టీ అభివృద్ధి కోసం అందరం కలిసి మరింత ఉత్సాహంతో పనిచేసి పార్టీ సిద్ధాంతాలను, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి చేరవేసేందుకు మరింతగా కృషి చేద్దామని కోరారు.అదే విధంగా కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం సామాజిక న్యాయంతో అన్ని వర్గాల వారికి ప్రాతినిధ్యం కల్పిస్తున్నామని త్వరలో అన్ని విభాగాల కమిటీల నియామకం జరుగుతుందని అన్నారు.

# ఖమ్మం ప్రజలకు శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

**ఖమ్మం నగరం, మార్చి 19, ప్రభాతవార్త:**



గురువారం వివిధ కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఖమ్మం కార్పొరేషన్ దీపక్ చౌదరి, ఏడో డివిజన్ టేకులపల్లి డబుల్ బెడ్ రూమ్ దగ్గర మసీదు వద్ద రంజాన్ సందర్భంగా స్థానిక నాయకులు నిత్యవసర సరుకులు అందజేసినారు. ఏడో డివిజన్ టేకులపల్లి డబుల్ బెడ్ రూమ్ దగ్గర మసీదు వద్ద రంజాన్ సందర్భంగా స్థానిక నాయకులునిత్యవసర సరుకులు అందజేసినారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన రంజాన్ తోఫాను 45వ డివిజన్ దీపక్ చౌదరి, ఇంటి వద్ద అందజేసినారుఈ కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేషన్ మేయర్ శ్రీమతి పూనకల్లు నీరజ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఖమ్మం కార్పొరేషన్ నాగాండ్ల



దీపక్ చౌదరి, ఎస్.కె.ఖాజా మాజీ ఐఎన్‌టీయుసీ ఖమ్మం పట్టణ అధ్యక్షులు, భోజడ్ల ప్రసన్న కృష్ణ ,బాణాల లక్ష్మణ్ ,నాలం సతీష్ ,ఎస్ కే ముజీబ్ ,ఖాదర్ బాబా ,జోగుపర్తి ఉపేందర్ ,చెంతల ఉపేందర్ ,విప్లవ కుమార్ ,పర్వత శ్రీను ,తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో భక్తిరస విరాజిల్లిన పుట్టమన్ను వేడుకలు

**- కళ్యాణ మహోత్సవానికి ఆధ్యాత్మిక శ్రీకారం**

**భద్రాచలం ప్రభాతవార్త కల్చరల్ :**

భద్రాచలం పుణ్యక్షేత్రంలో శ్రీ సీతారామచంద్ర స్వామివారి రామనవమి తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ మహోత్సవాల్లో భాగంగా గోవిందరాజు స్వామివారి ఆలయంలో నిర్వహించిన "పుట్టమన్ను కార్యక్రమం" భక్తుల మధ్య అపార భక్తిశ్రద్ధలను నింపింది. ఆలయ వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సంప్రదాయబద్ధంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది.పుట్టమన్ను కార్యక్రమం అనేది శ్రీ సీతారాముల కళ్యాణానికి ముందు నిర్వహించే అత్యంత ప్రాముఖ్యమైన ఆచారం. భూమాతను ఆహ్వానిస్తూ, పవిత్ర్యానికి సంకేతంగా పవిత్ర మట్టిని తీసుకురావడం ఈ కార్యక్రమంలో ప్రధానాంశం. ఈ మట్టి ద్వారా కళ్యాణ మండపానికి పవిత్రత చేకూరుతుందని పురాణాలు చెబుతున్నాయి. ఈ సందర్భంలో ఆలయ ప్రాంగణం మొత్తం మంగళవాద్యాలతో మార్మోగి, భక్తి పారవశ్యం నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో



హాజరై ఈ దివ్య కార్యక్రమాన్ని దర్శించి, శ్రీరాముని ఆశీస్సులు పొందారు. ఆలయ అధికారులు, అర్చకులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ వేడుకతో రామనవమి తిరుకళ్యాణ మహోత్సవాలకు శుభారంభం జరిగినట్లు భక్తులు భావిస్తారు




## నేడు బిజెపి ఆధ్వర్యంలో ధర్నా

**ఖమ్మం మార్చి 19, ప్రభాతవార్త:**

బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నేడు ఖమ్మం కలెక్టరేట్ ఎదుట ఉదయం 10 గంటలకు బిజెపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు ఒక ప్రకటన లో తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అమలు చేయకుండా తెలంగాణ ప్రజానీకాన్ని కాంగ్రెస్ మోసం చేస్తుందని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.

## భూదాన్ బాధితులు టౌన్ ఏసిపి రమణమూర్తికి ఫిర్యాదు

**- ఒక్కొక్కరి దగ్గర రూ.50 వేల నుంచి రూ.5 లక్షల వరకు వసూళ్లు**

**- 54.13 లక్షలు కట్టి మోసపోయిన 38 మంది బాధితులు**

**- టౌన్ ఏసీపీ కలిసి ఫిర్యాదు..**

**ఖమ్మం అర్బన్, మార్చి 19(ప్రభాతవార్త):**

ఖమ్మం అర్బన్ పరిధిలోని వెలుగుమట్ల రెవెన్యూ ప్రాంతంలో ఉన్న భూదాన్ భూములు, ప్రభుత్వ భూముల అక్రమార్కుల చేతుల్లో మోసపోయిన బాధితులు గురువారం ఖమ్మం టౌన్ ఏసిపి కార్యాలయంలో ఏసీపీ రమణమూర్తి ని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ వారితో మాట్లాడుతూ.. కమిషనరేట్ పరిధిలోని ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ తో పాటుగా, వివిధ పోలీస్ స్టేషన్ల లో భూదాన్ భూములు పేరుతో మోసపోయిన బాధితులు నుంచి ఫిర్యాదులు అందినట్టు తెలిపారు. అక్రమార్కులు బాధితుల దగ్గర ఒక్కొక్కరి నుంచి రూ.50 వేల నుంచి రూ. 5 లక్షల వరకు వసూళ్లకు పాల్పడినట్టు, అలా 38 మందిని మోసం చేసి రూ. 54.13 లక్షలు వసూళ్ళు చేశారన్నారు. బాధితులందరూ " పోలబోయిన ముత్తయ్య" కు సంబంధిత నగదును చెల్లించినట్టు ఆయన తెలిపారు. వారు నగదు చెల్లింపుల సమయంలో ముత్తయ్య ఇచ్చిన రసీదుల నకలను పోలీసు వారికి ఇచ్చి, అట్టి వ్యక్తి చేతిలో మోసపోయినట్టు దరఖాస్తు ఇచ్చినట్టు ఆయన తెలిపారు. అట్టి దరఖాస్తు విచారణలో భాగంగా పోలీసు వారు రసీదులను పరిశీలించగా అవి భూదాన్ వినోభాబావే వెల్ఫేర్ సొసైటీ పేరుతో, యు .సి .సి .ఆర్ .ఐ ( ఎం ఎల్ ) పార్టీ , పి.అరవింద్ పేరుతో ప్రింట్ చేయబడి ఉన్నట్టు పేర్కొన్నారు. అయితే ఆ రసీదులు పోలబోయిన ముత్తయ్య దురుద్దేశం తో అమాయక ప్రజల ను మోసం చేయాలని భావించి అట్టి రసీదులు ఇచ్చినట్టు తేలిందని ఏసిపి తెలిపారు. కాగా ఇప్పటికే భూదాన్ కేసుల్లో ముద్దాయిగా ఉన్న పోలబోయిన ముత్తయ్య ను జ్యుడీషియల్ రిమాండ్ కు పంపినట్టు ఆయన పేర్కొన్నారు. ఇదిలా ఉండగా కేసు లోతైన విచారణ కోసం ముద్దాయిని ఖానాపురం పోలీస్ వారు ముద్దాయిని పోలీస్ కస్టడీ కి కోరినట్టు తెలిపారు. సదరు విచారణలో మరికొన్ని నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు.



## ఆనందోత్సవాలతో ఉగాది పండుగ

**- ప్రజలందరూ సంతోషంగా ఉండాలి**

**- పినపాక ఎమ్మెల్యే పాయం**

మణుగూరు,ప్రభాతవార్త, మార్చి19:



మణుగూరు మండలంలోని ప్రజలు గురువారం ఆనందోత్స వాలతో శ్రీ పరా భవ నామ సంవత్సరం ఉగాది పండుగను ఘనంగా జరుపుకున్నారు. మణుగూరు పట్టణంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ ఎస్ ) ఖండ మణుగూరు వారి ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు ఉగాది పచ్చడి అందజేశారు. ప్రతి గ్రామంలోని ప్రధానాలయాల్లో పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఆయా ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ నూతన సంవత్సరంలో తమ



జాతక రాశి ఫలాలు ఎలా ఉన్నాయో ఆలయాల్లోని అర్చకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు తీర్థప్రసాదాలు అందుకున్నారు. మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉగాది పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పినపాక నియోజకవర్గంలోని అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు అందరూ ఎమ్మెల్యే పాయంను కలిసిఉగాది శుభాకాంక్షలు తెలిపారు. పినపాక ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు, సుఖశాంతులతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షి స్తూ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు పినపాక మాజీ ఎమ్మెల్యే, బీ ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును ఆ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు




## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన పోలీస్ అధికారులు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 19 :

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును గురువారం మణుగూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి, సీఐ పాటి నాగబాబు, ఎస్సై శ్రావణ్ లు కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. మణుగూరు తహసిల్దార్ అద్దంకి నరేష్ పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.



## మణుగూరులో పంచాంగ శ్రవణం

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి19:

మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో గురువారం శ్రీ పరా భవ నామ సంవత్సరం ఉగాది పండగ సందర్భంగా పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని నిర్వహించారు. పండితులు విస్సావజ్జుల శేషగిరిశర్మ ఉగాది పండుగ సందర్భంగా పంచాంగ శ్రవణం చేసి శ్రీ





పరాభవ నామ సంవత్సరం ప్రజలందరికీ సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షి స్తూ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## రంజాన్ తోఫా పంపిణీ చేసిన తహశీల్దార్ మణిదర్

అశ్వాపురం,ప్రభాతవార్త, మార్చి 19;

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని అశ్వాపురం మండల కేంద్రంలోని జామా మసీద్ వద్ద గురువారం తహశీల్దార్ మణిదర్ 120 ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్ల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవం, సౌభ్రాతృత్వంతో కలిసి జీవించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. రంజాన్ పండుగ ప్రేమ, సేవా భావం, సహనానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. అలాగే మండలంలోని మస్జీద్ ల అభివృద్ధి, అవసరాల కొరకు రూ 50 వేలు ప్రభుత్వం విడుదల చేయడం పట్ల



సభ్యులు కమిటీ సభ్యులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అశ్వాపురం సర్పంచ్ బానోత్ సదర్ లాల్, ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షుడు మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎస్.కె ఖదీర్,,జామా మస్జీద్ కమిటీ సభ్యులు షబ్బర్,హుస్సేన్, బాజీ వహీద్, సాదిక్, మస్జీద్ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన విద్యుత్ ట్రాన్స్ ఫారంలు ప్రారంభించిన సర్పంచ్

అశ్వాపురం, ప్రభాతవార్త మార్చి 19;



వెంకటాపురం గ్రామపంచాయతీ పీఎం జుగా పథకం ద్వారా మామిళ్ళ వాయి, గుట్టబోడు గ్రామాలలో విద్యుత్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో రెండు గ్రామాలకు ఏర్పాటు చేసిన రెండు నూతన ట్రాన్స్ ఫారం లను గురువారం వెంకటాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ మడకం మూలమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతే లక్ష్యంగా గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పన కొరకు పీఎం జుగా పథకం ద్వారా విద్యుత్ ట్రాన్స్ ఫారంలు ఏర్పాటు చేసి గిరిజన కుటుంబాలకు మీటర్ కలెక్షన్ లు ఇచ్చి వారి సమస్య పరిష్కరించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్ మెన్ శేఖర్,సుబ్బారావు, సాదిక్ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గేట్ 2026 ఫలితాల్లో హర్షద్ ప్రతిభ

జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 19:



దేశంలోని ఐఐటీలు, ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ఎంటెక్ పీహెచ్డీలో ప్రవేశం కోసం నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్ ( గేట్ ) 2026 ఫలితాల్లో మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన బొర్రా హర్షద్ ప్రతిభను కనబరిచి క్వాలిఫై అయ్యాడు. ఆల్ ఇండియా ర్యాంక్ 1282 తో పాటు 324 గేట్ స్కోరు సాధించాడు. ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశం కోసం హర్షద్ గేట్ స్థాయిలో మంచి స్కోరు సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనంతారం గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన బొర్రా ఉపేందర్, నాగమణి దంపతుల కుమారుడు హర్షద్ బాల్యం నుంచి ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లోనే విద్యను అభ్యసించాడు. ఏడవ తరగతి వరకు కిన్నెరసాని గురుకుల పాఠశాల, 10వ తరగతివరకు ఖమ్మంలోని ఐటిడిఏ ప్రతిభ కళాశాలలో విద్యనభ్యసించి మంచి మార్కులు సాధించాడు. హైదరాబాదులోని తెలంగాణ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యతో పాటు ఐఐటి కోచింగ్ కూడా తీసుకొని, ఆ తర్వాత జార్ఖండ్ రాష్ట్రంలోని ధన్ బాద్ లో బీటెక్ మైనింగ్ విద్యలో ప్రవేశం సాధించాడు. ప్రస్తుతం ఫైనల్ ఇయర్ చదువుతూ ఎంటెక్ విద్యను అభ్యసించేందుకు గేట్ ఎగ్జామ్ రాసి ఆల్ ఇండియా స్థాయిలో మంచి మార్కులతో స్కోరు సాధించి అర్హత సాధించాడు.

# పాపం "పాపకొల్లు ఆంబోతు"

**- వేటగాళ్ల ఉచ్చులో ఇరుక్కుంది**

**- ముందు, వెనక కాళ్లకు బిగుసుకున్న వైర్లు**

**- కాళ్ల గిట్టలు ఊడి రక్తస్రావంతో నరకయాతన**

**- సమాచారం తెలియడంతో కాపాడిన గ్రామస్తులు**

జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 19:

మండల పరిధిలోని పాపకొల్లు అటవీ ప్రాంతం రాజారావుపేట, కేసుపల్లి పొలాల వైపు మేతకు వెళ్లిన పాపకొల్లు గ్రామానికి చెందిన ఆంబోతు ఎద్దు వేటగాళ్ల అమర్చిన ఉచ్చులో ఇరుక్కుని నరకయాతన పడిన బాధాకర సంఘటన గురువారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం పాపకొల్లు గ్రామానికి చెందిన ఆంబోతు ఎద్దు రాజారావుపేట గ్రామం నుంచి కేసుపల్లి వైపు వెళ్లే మార్గంలో పంట పొలాల వైపు మేతకు వెళ్ళింది. అటవీ ప్రాంతం దగ్గరగా ఉండటంతో గుర్తుతెలియని వేటగాళ్ళు అడవి జంతువులను వేటాడేందుకు ఆ ప్రాంత పొలాల్లో ఉచ్చులు అమర్చారు. ఆ ప్రాంతం వైపు వెళ్లడంతో "పాపం ఆంబోతు" వేటగాళ్ల ఉచ్చుల్లో ఇరుక్కుపోయింది. వాహనాలకు ఉపయోగించే క్లచ్ వైర్లతో ఉచ్చులను అడవి జంతువుల వేట కోసం వేటగాళ్ళ పకడ్బందీగా అమర్చారు. దీంతో ఆంబోతు ముందు, వెనక కాళ్లకు ఉచ్చులు బిగుసుకుపోయాయి. చివరకు ఆంబోతు అటు, ఇటు కదలలేక నరకయాతన పడుతూ పెద్దగా అరుస్తూ ఇంటిదారి పట్టింది. పొలాల వైపు ఉన్న రైతు గమనించి సమాచారం ఇవ్వడంతో గ్రామస్తులు హుటాహుటిన ఆ ప్రాంతానికి వెళ్లారు. అప్పటికే ఆంబోతు కాళ్లకు వైర్లు బిగుసుకుపోవడంతో కాలి గిట్టలు ఊడిపోయి రక్తస్రావం జరిగింది. ముంద, వెనక కాళ్లకు వైర్లు బిగుసుకుపోవడంతో జాగ్రత్తగా ఆ బంధాన్ని విడదీసినా, మరో కాలికి ఉన్న ఉచ్చు గిట్టల్లో ఇరుక్కుపోయింది. మొత్తం మీద అడవి జంతువులను వేటాడేందుకు వేటగాళ్లు అమర్చిన ఉచ్చుల్లో ఆంబోతు ఎద్దు ఇరుక్కొని ఇబ్బంది పడిన విషయం ఆ ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికైనా సంబంధిత జిల్లా స్థాయి ఉన్నతాధికారులు పాపకొల్లు అటవీ రేంజ్ లో జరుగుతున్న అడవి జంతువుల వేటపై నిఘాను విస్తృతం చేసేందుకు శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు వ్యక్తం చేస్తున్నారు.



## చర్ల అభివృద్ధిలో నాటి పెద్దల పాత్ర అభినందనీయం

**- సివికే ఇంట అంబరాన్ని అంటిన ఉగాది సంబరాలు**

**- ప్రముఖులకు పాత్రికేయులకు ఘన సన్మానం**





**చర్ల, మార్చి19, ( ప్రభాతవార్త ):**
ఏజన్సీ ప్రాంతం అభివృద్ధిలో ఆనాటి పెద్దలు చింతలచెర్వు వెంకటాద్రి వానపల్లి బజార్ సీతాపతిరాజు దేవభక్తుని నందీశ్వరుడు కడెం మరళీ జవ్వాది మోహన్ రావు ఇందల రామారావు సివికే రావు కడెం మానిక్యాలరావు సుంకరి నరసయ్య పరుచూరి సుబ్బయ్య తడికల సత్యనారాయణ పెద్దాడ వెంకటా స్వావి కోసరాజు మురళీతో పాటు మరికొంత మంది ఆనాటి పెద్దలు చర్ల మండల అభివృద్ధికి ఎంతో కృషిచేసారని వారి కృషి ఫలితంగానే నేడు చర్ల అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందని ఆనాడు పెద్దలు వేసిన భాటలో నడుస్తూ మండల అభివృద్ధి మరింత మంది కృషిచేస్తున్నారని ప్రముఖ రంగస్థల కళాకారులు స్వాతంత్ర్య సమరయోధులు తామరపత్ర గ్రహీత చింతచెర్వు వెంకటాద్రి మనువడు సి.వి రమణ హైకోర్డు అడ్వకేట్ సిహెచ్ .సతీష్ కుమార్ లు అన్నారు.ఉగాది పర్వదినాన్ని పురష్కరించుకొని ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది ఉగాది సంబరాలు రైసుపేటలోని శైలజా విహార్ లో ఘనంగా నిర్వహించారు. తీపి పులుపు చేదు వగరతో తయారు చేసిన ఉగాది పచ్చడిని అందరికీ అందజేసారు.ఈ సందర్భంగా చీమలమర్రి మురళీ కృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో సివికే తనయులు మాట్లాడారు.అనంతరం ఆనాటి పెద్దలు గ్రామాభివృద్ధికి పాటు పడిన విదానాన్ని ప్రతిఒక్కరు ఎలా సమిష్టిగా కృషిచేసారు అన్నదానిపై మురళీ సఫులంగా వివరించారు.చర్లలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణం తాలిపేరు ఎడమ కాలువ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల పశువుల వైద్యాశాల ఏర్పాటు ఇలా అనేక అభివృద్ధికి ఆనాటి పెద్దలు కృషిచేసారని నేడు వారందరూ మన ముందు లేకున్నా నాడు వారు చేసిన కృషి ఫలితంగానే ఈ ప్రాంతంలో ఎందరో చదువులకు భీజాలు పడ్డాయని అన్నారు.వ్యవసాయం అంటే తెలియని ఇక్కడి గిరిజన గిరిజనేతరులకు వ్యవసాయం ఎలా చెయ్యాలి అని నేర్పారని దాని ఫలితంగా నేడు వరి మిర్చి వంటి పంటలు విశృతంగా పండిస్తున్నారని నాటి పెద్దలను స్ఫూర్తిగా తీసుకొని నేటి రాజకీయ నాయకులు వ్యాపారులు పట్టణ ప్రముఖులు ఈ ప్రాంత అభివృద్ధి సమిష్టిగా కృషిచెయ్యాలని సభలో పాల్గొని పలువురు ప్రసంగించారు. మాట్లాడిన వారిలో కొంగూరి రమణారావు తడికల లాలయ్య చింతూరి వెంక్రటావు పెద్దాడ ఆశలత శేశెట్టి సాంబశివరావు వాసు యలమంచి రవికుమార్ మచ్చా వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.అనంతరం నాటి పెద్దల వారసులకు పత్రికా విలేఖర్లకు ఘనంగా సన్మానం చేసారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుడు నల్లపు దుర్గా ప్రసాద్ చీమకుర్తి వీరభద్రం ఎడారి భూపతి మర్ల ప్రసాద్ మేడిచర్ల కుమార్ పొలిన లంకరాజు పున్నం రామకృష్ణ కిషోర్ సాయి చరణ్ బోరా పెద్దిరెడ్డి ఎర్రమిల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సారపాక లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు

**- ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం**

**- ప్రజా మరుగుదొడ్డి ప్రారంభం**

**- ప్రభుత్వ పాఠశాల నూతన భవనానికి శంకుస్థాపన**




**సారపాక, ప్రభాతవార్త:** సారపాకలో ఐటిసి సిఎస్ఆర్ నిధుల నుండి నిర్మించిన ప్రజా మరుగుదొడ్డి ను పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు ఉపాయం వెంకటేశ్వర్లు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 7.5 లక్షల రూపాయల వ్యయంతో ప్రజల అభీష్టం మేరకు ఐటిసి నిర్మించింది అన్నారు. అనంతరం గాంధీ నగర్ లో నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసి నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు జహంగీర్ జమీల కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. ఇల్లు నిర్మించుకోవాలనే తమ కలను నెరవేర్చిన నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. పేదోడి సొంతింటి కల నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. అనంతరం సారపాక పంచాయతీ పరిధిలోని రాజీవ్ నగర్ లో ప్రాథమిక పాఠశాల లో భద్రాచలం ఐటిడిఏ నిధుల ద్వారా సుమారు 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి, పంచాయతీరాజ్ శాఖ డీఈ వెంకటేశ్వరరావు, ఏఈ చక్రధరాచారి, ఐటీసీ అడ్మినిస్ట్రేటివ్ అధికారి చెంగల్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, పార్టీ జిల్లా మైనార్టీ సెల్ కన్వీనర్ మహిముద్ ఖాన్, స్థానిక సర్పంచ్ శివరాం కిషోర్ నాయక్, ఉప సర్పంచ్ కన్నిదారి రమేష్, వార్డు సభ్యులు మువ్వా వెంకటేశ్వర్లు (లడ్డ), మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి,ఇంగువ రమేష్ , పూలపల్లి సుధాకర్ రెడ్డి,భజన ప్రసాద్, చల్లా వెంకటనారాయణ, నియోజకవర్గ యువజన ఉపాధ్యక్షులు ఎడమ కంటి సుధాకర్ రెడ్డి,రహీం ఖాన్, టిఎన్టియుసి అధ్యక్షులు కనకమెడల హరిప్రసాద్, ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎల్లంకి రాము, దుగ్గెంపూడి శేశిరెడ్డి,తిరుపతి చంటి, వైయస్ఆర్సీపీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు టి.ఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి గాదెరామ కోటిరెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోటా నాగిరెడ్డి, సారెడ్డి అశోక్ రెడ్డి ,కైపు శ్రీనివాసరెడ్డి, క్రాంతి రెడ్డి, జితేందర్ రెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు ఉగాది ప్రతీక

**- విజయ విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులతో నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలి**

**- ప్రజలందరి జీవితాల్లో కొత్త ఏడాది సరికొత్త వెలుగులు నింపాలి**

**- సామూహిక వేడుకలు సమాజంలో సోదరభావాన్ని పెంపొందిస్తాయి**

**- కూనంనేని సాంబశివరావు, కొత్తగూడెం ఎమ్మెల్యే**

**కొత్తగూడెం, మార్చి 19 ప్రభాతవార్త:**
తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు ఉగాది పండుగ ప్రతీక అని, భక్తిభావంతో నిర్వహించే ఇలాంటి రథోత్సవాలు ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపుతాయని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఉగాది పండుగను పురస్కరించుకుని పట్టణంలోని విజయ విఘ్నేశ్వర స్వామి ఆలయం (గణేష్ టెంపుల్) కమిటీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన రథోత్సవ ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలందరూ విజయ విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. క్రోధినామ సంవత్సరంలో ప్రజలందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నిండాలని, ప్రతి ఇంటా పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని కోరారు. సామూహికంగా జరుపుకునే ఇలాంటి వేడుకలు సమాజంలో కులమతాలకు అతీతంగా సోదరభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి, ధార్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్, ఈఓ రజినీ కుమారి, కార్పొరేటర్లు బ్యాండు దుర్గా, విజయ్, మాజీ కౌన్సిలర్ యూసఫ్, పలువురు వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.








ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో అల్పాహార వితరణ

**పాల్వంచ టౌన్, మార్చి 19 ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అమలవుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 2026లో భాగంగా తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించారు. డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా,ఐపీఎస్ ఆదేశాల మేరకు కేటీపీఎస్ యూనిట్ టీజీఎస్పీఎఫ్ మైదానంలో అసిస్టెంట్ కమాండెంట్ ఎస్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. తోకల జగన్నాథం లక్ష్మమ్మ సేవా సమితి (టీ జే ఎస్ ఎస్) వ్యవస్థాపకుడు రాందాస్ అదనపు డివిజనల్ ఇంజనీర్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది కేటీపీఎస్ అసంఘటిత కార్మికులకు అల్పాహారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రధాన ఇంజనీర్ 7వ దశ జే. సూర్యనారాయణ, అసిస్టెంట్ కమాండెంట్ ఎస్.చంద్రశేఖర్ హాజరయ్యారు.అలాగే ఉప ప్రధాన ఇంజనీర్లు జి. శ్రీనివాస్,రాజకుమార్, పరిశీలకుడు డి.కిరణ్ మరియు ఎస్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.



## నిరుపేదలకు అండగా... కేకే

**- ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటూ**

**సొంత ఖర్చులతో రంజాన్ తోఫాలు పంపిణి...**

**కొత్తగూడెం, మార్చి 19 ప్రభాత వార్త:**
తనను గెలిపిస్తే డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నారు కార్పొరేటర్ కనుకుంట్ల శ్రీనివాస్ అలియాస్ కేకే శ్రీను ... కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో 25వ డివిజన్ అభ్యర్థిగా గెలుపొందిన కేకే శ్రీను ఇటీవల నూతన బోర్ ను ఏర్పాటు చేయడంతో పాటు ప్రజలకు ఎలాంటి అవసరం ఉన్న వెంటనే స్పందిస్తున్నారు. గత నెలలో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో 25వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటి చేసిన కెకె శ్రీను ప్రచారం నిర్వహిస్తుండగా ఏ పవర్ హౌస్ బస్తీ మహిళలు నీటి కొరత ఉంది అని, గతంలో వేసిన బోర్ పనిచేయట్లేదు అని వివరించగా కేకే శ్రీను స్పందిస్తూ తాను కార్పొరేటర్ గా గెలిచిన ఆనతి కాలం లోనే ప్రభుత్వ నిధులు మంజూరు అయినా అవ్వకపోయినా తప్పకుండా తాను బోర్ వేయించి నీటి ఎద్దడిని తీరుస్తానని హామీ ఇచ్చారు. దానికి కట్టుబడి పని పూర్తి చేసారు. అదే విదంగా గురువారం డివిజన్ లో ఉన్న నిరుపేద ముస్లింలు అందరికి తన సొంత ఖర్చులతో ఆయన రంజాన్ తోఫాలు అందించారు. తనను గెలిపించింది మీరే , మీకు ఏ కష్టం వచ్చినా మీ ఇంటి పెద్ద బిడ్డ లాగా ముందుండి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని కేకే తెలిపారు. 25వ డివిజన్లో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వీలున్నంత త్వరగా పరిష్కారం చేసి చూపిస్తానని హామీ ఇస్తున్నారు.



## మల్లు స్వరాజ్యం" పోరాటాల బాటలోనే పయనిద్దాం..

### మల్లు స్వరాజ్యం 4వ వర్ధంతి కార్యక్రమంలో ..

### సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు..

*కొణిజర్ల మార్చి 19 ప్రభాత వార్త :*

భూమి కోసం, బుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో తుపాకీ పట్టి రజాకార్లను తన్ని తరిమి, బానిస సంకెళ్లనుండి ప్రజల్ని విముక్తి చేసి,ప్రజల హక్కులకోసం అలుపెరుగని పోరాటం చేసిన తెలంగాణ వీరనారీ శక్తి, అమరజీవి కామ్రేడ్ మల్లు స్వరాజ్యం నడిచిన ప్రజ పోరాటాల బాటలోనే పయనిద్దామని సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. కామ్రేడ్ మల్లు స్వరాజ్యం నాలుగవ వర్ధంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలో గల సిపిఐ(ఎం) పార్టీ కార్యాలయంలో సిపిఐ(ఎం) మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు అధ్యక్షతన, అమరజీవి కామ్రేడ్ మల్లు స్వరాజ్యం వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు హాజరై, ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ శ్రమ జీవులపై దొరలు, భూస్వాముల నియంత చేష్టలపై విసిగి వేసారుతున్న తరుణంలో కమ్యూనిస్టు పోరాట యోధులు దున్నే వాడిదే భూమి అనే నినాదంతో సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో నేను సైతం ప్రజా పోరుబాటలోనే.. అంటూ కామ్రేడ్ మల్లు స్వరాజ్యం తుపాకీ చేతపట్టి,ముందుకు సాగి పేదల కష్టాన్ని దోచుకొని తిన్న దొరలు,భూస్వాములు,రజాకార్లను కడగడలాడించి,ప్రజల్లో నరనరానా చైతన్యం నింపి, గడీల పాలనకు అంతం పలికి సాయుధ పోరాటాన్ని ముందుకు నడపడంలో మొక్కవోని కృషి చేసి వెట్టి చాకిరికి విముక్తి పలికేలా చేసి, ప్రజలు, మహిళా హక్కుల కాపాడడంలో అలుపెరుగని పోరాటం చేసిన విప్లవ పోరాట వీరనారీమణి, అమరజీవి కామ్రేడ్ మల్లు స్వరాజ్యం సేవలు నేటి తరాలకు ఆదర్శమని,సేవలు కొనియాడి,ఆమె నడిచిన కమ్యూనిస్టు విప్లవ ప్రజా పోరాటాల బాటలోనే పయనించి, ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజాస్వామిక వాదులందరూ కార్యోన్ముకులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సీనియర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య, సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ మెంబర్ తాతా పద్మ, పార్టీ మండల కమిటీ సభ్యులు మోత్కూరు వెంకటేశ్వర్లు, పాప కంటి నాగేశ్వరరావు, తాతా వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు అండగా నిలిచిన ప్రజా నాయకుడు బోడేపూడి రమేష్ బాబు

### కామేపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు

*కామేపల్లి,మార్చి 19 ప్రభాతవార్త :*

జీవితాంతం పేదలకు అండగా నిలిచిన ప్రజా నాయకుడు దివంగత బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బోడేపూడి రమేష్ బాబు అని బీఆర్ఎస్ నాయకులు అన్నారు.కామేపల్లి మండలం పండితాపురం లో రమేష్ బాబు 10వ,వర్ధంతి సందర్భంగా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంత రం నాయకులు మాట్లాడు తూ ఈ ప్రాంత అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పోరాడిన గొప్ప మహనీయుడని కొనియాడారు.ఆయన ఆశయాలు,సిద్ధాంతాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రమేష్ బాబు సతీమణి అనురాధ, బీఆర్ఎస్ మండల నాయకులు తీర్దాల చిదంబర రావు, బోడేపూడి వీర ప్రతాప్ , యలమద్ది అప్పారావు, అంతోటి అచ్చయ్య, వడియాల కృష్ణారెడ్డి , మూడ్ కృష్ణ ప్రసాద్ నాయక్, సామ మోహన్ రెడ్డి, కాట్రాల రాంబాబు, నునావత్ సూర్య, మాలోత్ కిషన్, బాదావత్ సాజీ, జాటోత్ జాయ్ లూసి, శతకోటి హనుమంతరావు, తూము బాబు,పుచ్చకాయల వెంకటేశ్వర్లు,బాణోత్ రవి, అజ్మీరా హరి నాయక్, పుచ్చకాయల ఉదయ్ , ముత్యం రామకృష్ణ,ఆదూరి ప్రసాద్,ధరావత్ నాగేశ్వరా వు తదితరులు పాల్గొన్నారు.




## సమస్యలను సత్వరమే పరిష్కరించి ఆదుకోవాలి

### సిఐటియు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య కు

### విన్నవించిన ఆశా కార్యకర్తలు, మధ్యాహ్న భోజన వర్కర్లు

*కామేపల్లి, మార్చి 19 ప్రభాతవార్త:*

సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలనిఆశా కార్యకర్తలు, మధ్యాహ్న భోజన వర్క ర్లు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను గురువారం కలిసి విన్నవించారు.సిఐటి యు మండల కమిటీ ఆధ్వర్యంలో వర్కర్లుఎమ్మెల్యే కనకయ్య కు శాలువా కప్పి సత్క రించారు.అనంతరం సిఐటియు మండల కార్యదర్శి బాదావత్ శ్రీను మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18000 ఇవ్వాలని,పని భారం తగ్గించాలని,హెల్త్ కార్డు ఇవ్వాలని, ప్రతి నెల బిల్లులు చెల్లిం చాలని కోరారు.మధ్యాహ్న భోజన వర్కర్లు సమస్యలను పరిష్కరించాలని వారికి కనీస వేతనం రూ.18000 ఇవ్వాలని, హెల్త్ కార్డు ఇవ్వాలని,వారికి ప్రతి నెల బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ మండల కార్యదర్శి కొర్ర నీలా,మధ్యాహ్న భోజన వర్కర్స్ మండల కార్యదర్శి సుగుణమ్మ,రేఖ,సత్యవతి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా విజ్ఞాన్ స్కూల్లో వార్షికోత్సవ వేడుకలు..

### జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

### కాపా చంద్రకళ వైస్ చైర్మన్ కట్ల సంతోష్.

*.వైరా టౌన్ మార్చి 19 (ప్రభాతవార్త)*

గ్రామీణ ప్రాంతీయ విద్యార్థులకు విద్యను అందించే లక్ష్యంగా విజ్ఞాన్ స్కూల్ యాజమాన్యం పనిచేయడం జరుగుతుంది.విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని వైరా మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ సూచించారు. పరుచూరి గార్డెన్‌లో నిర్వహించిన విజ్ఞాన్ పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ అత్యిధిగా హాజరయ్యారు. విజ్ఞాన్ పాఠశాల విద్యా సంస్థల నిర్వాహకులు జయప్రకాష్, మున్సిపల్ చైర్మన్ కాప చంద్రకళ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ తో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 17 ఏళ్లుగా విజ్ఞాన్ విద్యాసంస్థలను ప్రారంభించి విజయవంతంగా నడిపిస్తున్న యాజమాన్యాన్ని అభినందించారు.విద్యార్థులు చదువులతో పాటు వివిధ యాక్టివిటీస్‌పై దృష్టిసారించాలని సూచించారు.తల్లిదండ్రులు పిల్లల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని, సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచాలని సూచించారు. అనంతరం విద్యా సంస్థల యాజమాన్యులు జయప్రకాష్ మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చేందుకు కృషి చేస్తున్నాము. ప్రతి ఏటా నవోదయాకి ఐదు నుంచి పది సీట్లు వచ్చే విధంగా విద్యార్థులకు విద్యను అందిస్తున్నాము.ఈ చేయాలని కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయప్రకాష్, మున్సిపల్ చైర్మన్ కాప చంద్రకళ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ కేజీ సిరిపురం గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, లక్ష్మీపురం గ్రామ మాజీ ఉప సర్పంచ్ మల్లు రామకృష్ణ, సారిక,ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు, పాల్గొన్నారు.








## శ్రీ కోదండ రామాలయం నూతన పున:నిర్మాణానికి రూ.1లక్షలు23వేలు విరాళం.

*ఏన్కూరు,మార్చి19, ప్రభాత వార్త :*

మండల కేంద్రమైన ఏన్కూరులోని శ్రీ కోదండ రామాలయం నూతన పున:ని ర్మాణం కోసం..దాత ఏన్కూరు గ్రామానికి గోపిక ప్లైయాస్ బ్రిక్స్ కంపెనీ ప్రొప్రై టర్ పొన్నం హరికృష్ణ కుటుంబ సభ్యులు కలిసి 1లక్ష..23




వేల..456 రూపా యలు శ్రీ కోదండ రామాలయం కమిటీ సభ్యులకు కొత్త సంవత్స ర ఉగాది పండుగ రోజున అందజేశారు.శ్రీ కోదండ రామాలయం నూతన పున : నిర్మా ణం జరగడంతో శ్రీ సీతా రామచంద్రస్వామి దేవుడి మీద ఉన్న భక్తి..ప్రేమతో తమకు తోచిన విధంగా విరాళం అందజేయడం జరిగిందని పొన్నం హరికృష్ణ కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ముందుగా శ్రీ కోదండ రామాలయం ప్రధాన అర్చకులు మేడూరి రంగాచార్యులు కొత్త సంవత్సరం ఉగాది పండగ సంద ర్భంగా పొన్నం హరికృష్ణ కుటుంబ సభ్యులకు పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు.ఈ కార్య క్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు,పాల్గొన్నారు.

## నేడు వైరాలో ఠాను నాయక్ వర్ధంతి సభ

*వైరా టౌన్ మార్చి 19 (ప్రభాతవార్త)*

వీరతెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు భూస్వాములకు దొరలకు వ్యతిరేకంగా పోరాడి అమరవీరుడు జాటోత్ ఠాను నాయక్ 77వ వర్ధంతి సభ మార్చి 20న తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వైరా పట్టణం బోడెపూడి భవన్ లో ఉదయం 10 గంటలకు జరుగుతుందని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలిపారు. తెలంగాణ సాయుధ రైతంగ పోరాటం చరిత్ర గిరిజనులు భూ సమస్య అంశంపై తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు, బండి రమేష్ లు ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. సభకు గిరిజనులు, సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు ఉద్యోగస్తులు, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.



## తల్లాడలో ఇఫ్తార్ విందు

*తల్లాడ, మార్చి 19, ప్రభాతవార్త*

తల్లాడ మసీద్‌లో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని వైరా మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కాపా సుధాకర్, మల్లవరం సర్పంచ్ కటికి కిరణ్‌కుమార్ ప్రారంభించారు. గురువారం మసీద్ ఆవరణలో ఏర్పాటు చేసిన విందుకు వివిధ గ్రామాల నుండి ముస్లిం సోదరులతో పాటు రాజకీయ నాయకులు హాజరయ్యారు. మతాలకతీతంగా ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మసీద్ కమిటి సభ్యులు నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో దుండేటి వీరారెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, వేమిశెట్టి నాగన్న, గోవిందు శ్రీను, అడపా అనిల్ చౌదరి, దీవెల కృష్ణయ్య, దీవెల వెంకటేశ్వరరావు, గుజ్జర్లపూడి చింటు, కమిటి నిర్వాహకులు షేక్ అక్బర్, షేక్ ఈసుబ్, షేక్ గాలీబ్, షేక్ మదార్, షేక్ జమాల్, షేక్ మెహరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కామాక్షి ఏ కామేశ్వర స్వామి వార్షికోత్సవం

**- హాజరై ప్రత్యేక పూజలు చేసిన డాక్టర్ మట్ట..**

సత్తుపల్లి మార్చి 19 (ప్రభాతవార్త:





సత్తుపల్లి మండలంగంగారం గ్రామంలో ఏం చేసి ఉన్న శ్రీ కామాక్షి ఏకామేశ్వరస్వామి వారి 53వ వార్షిక ఉగాది మహోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి, గ్రామ అభివృద్ధి దాత, మండల కాంగ్రెస్ యువ నాయకులు, దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారి వార్షిక మహోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వార్షిక మహోత్సవ వేడుకలకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని డాక్టర్ మట్టా దయానంద్ చేతుల మీదుగా ప్రారంభించగా భక్తులు పెద్ద ఎత్తున హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందబాబు, గంగారం గ్రామ సర్పంచ్కాకర్లరేవతి,ఉపసర్పంచ్ బెజవాడ రాధ, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యమల ముత్యాలరావు, వార్డు సభ్యులు మొగిలిచర్ల మోహనా చారి, గ్రామ కాంగ్రెస్ నాయకులు కోలగట్ల చెన్నారావు,కావేటి అప్పారావు, కొడపాక గాంధీ, కొండపల్లి మహేష్, బెజవాడ శ్రీనివాసరావు, చిమట వెంకటేశ్వరరావు, చిన్ని వెంకటేశ్వరరావు,రాయలవరపు ప్రసాద్,బెజవాడ మనోజ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

## హోమ్ గార్డ్ శ్రీనివాస్ మృతి...

**- నివాళులర్పించిన కాంగ్రెస్ నేత డాక్టర్ మట్ట...**

సత్తుపల్లి మార్చి 19 (ప్రభాతవార్త):



హోంగార్డ్ ఫైల్ ఫోటో



సత్తుపల్లి మండలం రామానగరం గ్రామానికి చెందిన పోలీస్ హోంగార్డ్ బుద్ద శ్రీనివాసరావు గుండె పోటుతో గురువారం మృతి చెందాడు . మృతునికి భార్య , ఇద్దరు సంతానం, ఉగాది పర్వదినాన్ని శ్రీనివాస్ మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. సమాచారం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయకుమార్ రామానగరంలోని స్వగృహానికి వెళ్లి శ్రీనివాస్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు కలుసుకొని ప్రగాఢ సానుభూతితెలియజేశారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు, పలువురు పోలీస్ సిబ్బంది, హోంగార్డులు హాజరై శ్రీనివాస్ కి నివాళులర్పించారు.మండల నాయుకులు,గ్రామ కాంగ్రెస్ నాయుకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్తుపల్లి ఏరియాలో నిర్మాణాత్మక సమావేశాలు నిర్వహించాలి..

**- సింగరేణి జీఎం శ్రీనివాస్‌ను కోరిన ఏఐటీయూసీ...**

సత్తుపల్లి మార్చి 19 (ప్రభాతవార్త :



నూతనంగా ఏర్పాటైన సత్తుపల్లి సింగరేణి ఏరియాలోని బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవటానికి, కార్మికుల సంక్షేమం, భద్రతపై దృష్టి సారించడానికి యజమాన్యం క్రమం తప్పకుండా నిర్మాణాత్మక సమావేశాలు నిర్వహించాలని సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాసును ఏఐటీయూసీ నాయకులు గురువారం కలిసి వివరించారు.ఏరియా జీఎం నేతృత్వంలో కార్మిక సంఘాలతో జరిగే ఈ భేటీలు,రక్షణ అవగాహన, ఉత్పత్తివృద్ధి, పని సంస్కృతిని మెరుగువరచడం పైప్రధానంగాపనిచేస్తాయని,ఈ సమావేశాలు సంస్థ మనుగడకు, పనితీరు మెరుగుదలకు కార్మికుల సమస్యల సకాలంలో పరిష్కారానికి దోహదపడతాయి అని సత్తుపల్లి కార్యదర్శి సముద్రాల సుధాకర్ తెలిపారు.గుర్తింపు సంఘం ఏఐటీయుసి స్ట్రక్చర్ కమిటీ మెంబెర్స్ గా సుధాకర్, భీమయ్య,భరణి పేర్లను వారు జీఎం కి ఇవ్వటం జరిగింది. సానుకూలంగా స్పందించిన జీఎం శ్రీనివాస్ త్వరితగతన నిర్మాణాత్మక సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో సూర్యప్రకాష్,కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 25న కల్లూరులో క్రీడా పాఠశాల ఎంపికలు

కల్లూరు, మార్చి 19, (ప్రభాతవార్త:



కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో గల 6 మండలాలకు క్రీడా పాఠశాలల ఎంపికలు, పోటీలు నిర్వహించనున్నట్లు క్రీడల నిర్వాహక కమిటీ తెలిపింది. కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఏనుకూరు మండలం, తల్లాడ మండలం, కల్లూరు మండలం, పెనుబల్లి మండలం, సత్తుపల్లి మండలం, వేంసూరు మండలాలపరిధిలో గల ఈ విద్యా సంవత్సరం మూడో తరగతి చదువు తున్న విద్యార్థిని విద్యార్థులు అర్హులు ఈ పోటీలలో పాల్గొనటానికి ఆన్లైన్ చేసినటువంటి అప్లికేషన్ ఫామ్, మూడవ తరగతి చదువుతున్న ధ్రువపత్రము, ఆధార్ కార్డు వీరి యొక్క వయసు 01/09/2017 నుండి 31/08/2018 మధ్య జన్మించి వుండాలని ఈనెల 25 ఉదయం తొమ్మిది గంటల వరకు కల్లూరు మినీ స్టేడియం క్రీడా ప్రాంగణంలో హాజరు కావలెను. ఈ పోటీల నిర్వహణ బాధ్యతను డి వై ఎస్ ఓ ఖమ్మం సునీల్ రెడ్డి కల్లూరు మినీ స్టేడియం అడ్మినిస్ట్రేటర్ పసుపులేటి వీరరాఘవయ్య, కల్లూరు మండల విద్యాశాఖ అధికారిని పత్తిపాటి నివేదిత, కల్లూరు మండల వ్యాయామ ఉపాధ్యాయులు, దర్శకులు క్రీడా శిక్షకులు సూచనలు, సలహాలు అందిస్తారని తెలిపింది. ఈ పోటీలను ఖమ్మం జిల్లా యువజన క్రీడల అభివృద్ధి శాఖ ఖమ్మం వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

## కొండ బుచ్చిబాబుకు నివాళులర్పించిన ధరావత్ మోహన్ నాయక్

కల్లూరు, మార్చి 19, (ప్రభాతవార్త :



కల్లూరు మున్సిపాలిటీ అంబేద్కర్ నగర్ కు చెందిన కొండ బుచ్చిబాబు మృతిచెందగా గురువారం వారి భౌతిక గాయానికి కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ పూలమాలవేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో కల్లూరు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు, వార్డు కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు తదితరులు పరామర్శించారు.




## డిసిసిలో సత్తుపల్లికి చెందిన ముగ్గురికి దక్కిన పదవులు...

**- సోమిరెడ్డికి జనరల్ సెక్రెటరీ, ఉపాధ్యక్షులుగా కృష్ణవేణి, సుధాకర్,కి ఛాన్స్...**

సత్తుపల్లి మార్చి 19 (ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీలో ఆది నుంచి పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న వారిని రాష్ట్ర అధిష్టాన వర్గం గుర్తించి నూతనంగా ఏర్పాటు చేసినజిల్లా కాంగ్రెస్ కమిటీ లో సత్తుపల్లి నియోజకవర్గానికి చెందిన ముగ్గురికి పదవులు కల్పిస్తూ గురువారం రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ, మహేష్ కుమార్ గౌడ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కాంగ్రెస్ కమిటీలో నియామకమైన ఈ ముగ్గురు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికోసం పూర్వం నుంచి శక్తి వంచన లేకుండా పనిచేస్తూ, ప్రస్తుతం పార్టీలో వివిధ పదవుల్లో కొనసాగుతూ ఉన్నారు. నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీలో జనరల్ సెక్రెటరీగా నియామకమైన ఏన్సూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన పుచ్చకాయల సోమిరెడ్డి ప్రస్తుతంజిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగాకొనసాగుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో, ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సోమిరెడ్డి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేశారు. జిల్లా ఉపాధ్యక్షులుగా నియామకమైన కాపా సుధాకర్ , ప్రస్తుతంతల్లాడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. పెనుబల్లి గ్రామానికి చెందిన బుక్క కృష్ణవేణి జిల్లా కాంగ్రెస్ కమిటీలో ఉపాధ్యక్షులుగా నియమిస్తూ టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. కృష్ణవేణి మాజీ జెడ్పిటిసి, మాజీ ఎంపీటీసీ, పదవులు తోపాటు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షురాలుగా, విలేజ్ కమిటీ మానిటరింగ్ మెంబర్గా, పలు పదవులు గతంలో నిర్వహించారు. తమకు జిల్లాస్థాయిలో కాంగ్రెస్ పార్టీలో పదవులు కల్పించినందుకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు, జిల్లా కు చెందిన మంత్రులైన ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయిదయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లకు, సోమిరెడ్డి , సుధాకర్ ,బుక్క కృష్ణవేణులు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు

పెనుబల్లి, మార్చి19,(ప్రభాతవార్త: తెలుగు ప్రజల నూతన సంవత్సరం ఉగాది వేడుకలు మండలంలో ప్రతి గ్రామం లో ఘనంగా నిర్వహించినారు. గ్రామాల్లోని దేవాలయాల్లో ఉదయం అమావాస్య గడియలు అనంతరం వేదపండితులు సంప్రోక్షణ అనంతరం ప్రత్యేక అలంకరణ చేశారు. అలంకరణ అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ఉగాది షడ్రుచుల పచ్చడి ని అందించారు.

## ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ

పెనుబల్లి, మార్చి 19, (ప్రభాతవార్త:



మండల పరిధిలోని అడవిమల్లెల గ్రామంలోని రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం కుటుంబాలకు బిఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ మందడపు అశోక్ కుమార్ రంజాన్ తోఫా ను అందజేశారు. గ్రామంలోని 18 కుటుంబాలకు రంజాన్ తోఫా ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గుంట్రు రమేష్, కొల్లి గోపాలరావు, షేక్ హిబ్రహీం, హుస్సేన్, రఫీ, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా రేగూరి వాసవి నియామకం

*నేలకొండపల్లి, మార్చి 19 (ప్రభాతవార్త):*

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా నేలకొండపల్లి గ్రామంకు చెందిన రేగూరి వాసవి నియామకమైనారు. ఈ మేరకు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గురువారం ఇక్కడికి ఉత్తర్వులు పంపారు. నేలకొండపల్లి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా, కొరట్లగూడెం మాజీ ఎంపీటీసీ మెంబర్ గా రేగూరి వాసవి బాధ్యతలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి వెన్నంటి ఉంటూ కాంగ్రెస్ పార్టీ తరపున పలు పోరాటాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కోసం రేగూరి వాసవి చేసిన ఉద్యమ పోరాటాలను గుర్తించిన టిపిసిసి అధిష్టానం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా బాధ్యతలను అప్పగించింది. తనపై ఎంతో నమ్మకంతో ఇంతటి బాధ్యతలు అప్పగించిన టిపిసిసి అధ్యక్షుడు



మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ, డిసిసి మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ లకు రేగూరి వాసవి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆమె చెప్పారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా రేగూరి వాసవి నియామకం పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు హర్షం ప్రకటించారు.

## ముస్లీం సోదరులకు రంజాన్ తోఫా కిట్లు అందజేత

*నేలకొండపల్లి, మార్చి 19 (ప్రభాతవార్త):*

రంజాన్ మాసం పర్వదినంను పురస్కరించుకుని గురువారం నేలకొండపల్లి లోని మజీద్ నందు గ్రామం లోని ప్రతి ఒక్క ముస్లీం



సోదరుల కుటుంబానికి స్థానిక గ్రామ ప్రముఖుడు వెలగపూడి వెంకటరత్నం రంజాన్ తోఫా కిట్లు అందజేశారు. గత రెండేళ్లుగా నేలకొండపల్లి గ్రామం లోని ముస్లీం సోదరులకు ఆయన రంజాన్ తోఫా కిట్లు అందజేస్తున్నారు. దీంట్లో భాగంగానే ఈ ఏడాది కూడా అయన ముస్లీం సోదరులకు రంజాన్ తోఫా కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ముస్లీం సభ్యులు ఎస్.కె. జమాల్ పాషా, నేలకొండపల్లి మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ వాజిద్, షేక్. సత్తార్, రహీం, మహమ్మద్ జాన్ మొహమ్మద్, ఫరీద్, షేక్. సలాం, అజీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్

*నేలకొండపల్లి, మార్చి 19 (ప్రభాతవార్త):*

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి సికింద్రాబాద్ కిమ్స్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న కొంగర గ్రామం కు చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థి పొట్ట ఆకాష్ ను గురువారం రాజారాంపేట గ్రామ సర్పంచ్ రాయపూడి కొమారావు పరామర్శించారు. విద్యార్థి పొట్ట ఆకాష్ వైద్య ఖర్చుల నిమిత్తం ఆయన రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఆకాష్ త్వరగా కోలుకోవాలని ఆయన దేవుణ్ణి వేడుకున్నారు.



## మల్లు స్వరాజ్యం జీవితం స్ఫూర్తిదాయకం

### కారేపల్లి లో మల్లు స్వరాజ్యం వర్ధంతి

*కారేపల్లి మార్చి 19 (ప్రభాత వార్త):*

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు, ఐద్వా వ్యవస్థాపకుల్లో ఒకరైన మల్లు స్వరాజ్యం జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి అన్నారు. స్వరాజ్యం 4వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం కారేపల్లి లో ఆమె చిత్రపటాల వద్ద ఐద్వా నాయకురాలు నివాళులర్పించారు. ఈసందర్భంగా ఉమావతి మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం పోరాట



స్ఫూర్తిని కొనియాడారు. 12 ఏళ్ల వయస్సులోనే వెట్టి చాకిరీ, బానిసత్వానికి వ్యతిరేకంగా నాటి దొరలు, జాగీరుదారులపై పోరాటం చేసిన గొప్ప నాయకురాలన్నారు. తుది శ్వాస విడిచే వరకు ఎర్ర జెండా నీడలో, పేదల పక్షాన నిలిచారన్నారు. ఆమె చూపిన పోరాట స్ఫూర్తితో మహిళా హక్కుల కోసం పోరాడుదాం అన్నారు . ఈకార్యక్రమంలో ఐద్వా నాయకురాలు చిత్తారు రమాదేవి, ఇదిగాని అనిత, ఏనుగుల పద్మ, కొండబోయిన రమ్య, ఇదిగాని లింగమ్మ, శ్రావ్య, శారద తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కమిటీలో ఐదుగురు కాంగ్రెస్ నేతలకు చోటు

*కారేపల్లి మార్చి 19 (ప్రభాతవార్త)*

జిల్లా కాంగ్రెస్ కమిటీ నందు సింగరేణి మండలానికి చెందిన ఐదుగురు నేతలకు ప్రాతినిధ్యం లభించిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ మండల కోఆర్డినేటర్ గాంధీ తెలిపారు. కారేపల్లి లో గురువారం మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పనిచేస్తున్న నేతలకు సముచిత స్థానం కల్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలుగా పగడాల మంజుల జిల్లా ఉపాధ్యక్షులుగా కాప సుధాకర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బానోతు రామ్మూర్తి జిల్లా కార్యదర్శిగా నట్టు వీరభద్రం ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా పాటి





నర్సయ్యలకు స్థానం లభించింది అన్నారు. సింగరేణి మండలం లో పార్టీ ఉన్నతికి నాయకులు పాటుపడాలని సూచించారు.

## నేడు పండితాపురం పశువుల సంత వేలం

### సర్పంచ్ అనురాధ, ఉప సర్పంచ్ మల్లికార్జున్, కార్యదర్శి శంకర్

*కామేపల్లి, మార్చి 19 (ప్రభాతవార్త):*

కామేపల్లి మండలం కొమ్మినేపల్లి పంచాయితీ పరిధిలోని పండితాపురం శ్రీ కృష్ణ ప్రసాద్ పశువుల సంత బహిరంగ వేలం ను శుక్రవారం ఉదయం 10 గంటలకు సంత ఆవరణంలో నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శి జి.శంకర్ గురువారం తెలిపారు.ఏప్రిల్ 1, 2026 నుండి మార్చి 31, 2027 వరకు సంత నిర్వహణకు గాను వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పిసా చట్టం ప్రకారం పంచాయితీ పరిధిలోని గిరిజనులు మాత్రమే వేలంలో పాల్గొనేందుకు అర్హులన్నారు.వేలంలో పాల్గొనేవారు ధరావత్ సొమ్ము, రిజిస్ట్రేషన్ ఫీజు కింద రూ.30,00,000 తో పాటు సాల్వెన్సీ కింద రూ.5,00,000 డిడి లేదా నగదు రూపంలో పంచాయతీ కార్యదర్శి కొమ్మినేపల్లి పేరుతో డిపాజిట్ గా చెల్లించి పాటలో పాల్గొనాలని కోరారు.పాట పాడేవారు కనిష్టంగా రూ.10, గరిష్టంగా రూ.50 వరకు పాడాలని కోరారు.హెచ్చు పాటదారుడు పాడిన వెంటనే మొత్తం1/3 వంతు పైకంను సాయంత్రం 4 గంటల లోపు చెల్లించాలని కోరారు.మిగిలిన మొత్తం పైకం 9 సమాన వాయిదాలలో 31 డిసెంబర్ 2026 వరకు చెల్లించాలని కోరారు.లేని యెడల హక్కులు రద్దుపరిచి చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.






## జిల్లా కాంగ్రెస్ పార్టీ స్పోక్ పర్సన్ గా బచ్చలకూరి నాగరాజు నియామకం

*నేలకొండపల్లి, మార్చి 19 (ప్రభాతవార్త):*

జిల్లా కాంగ్రెస్ పార్టీ స్పోక్ పర్సన్ గా కొరట్లగూడెం గ్రామంకు చెందిన కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు నియామకమైనారు. ఈ మేరకు గురువారం టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నియామక ఉత్తర్వులు ఇక్కడకు పంపారు. నేలకొండపల్లి మండలం కొరట్లగూడెం గ్రామానికి చెందిన బచ్చలకూరి నాగరాజు గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నో పోరాటాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారమే



లక్ష్యంగా పెట్టుకుని పలు ఉద్యమ పోరాటాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చుకునేందుకు విశేషంగా చేసిన కృషిని గుర్తించిన టిపిసిసి అధిష్టానం బచ్చలకూరి నాగరాజును ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ స్పోక్ పర్సన్ గా నియామకం చేశారు. తనపై ఎంతో నమ్మకంతో ఇంతటి బాధ్యతలు అప్పగించిన టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ, డిసిసి మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ లకు బచ్చలకూరి నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన చెప్పారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ స్పోక్ పర్సన్ గా బచ్చలకూరి నాగరాజు నియామకం పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు హర్షం ప్రకటించారు.

## ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలి

*నేలకొండపల్లి, మార్చి 19 (ప్రభాతవార్త):*

ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు వెల్లడించారు. నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో గువ్వలగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా మూడవ రోజైన గురువారం ఉగాది పండుగ పర్వదినాన ముదిగొండ మండలం సువర్ణపురం రెవెన్యూ గ్రామం లోని శ్రీ వృద్ధగిరి లక్ష్మీ నరసింహస్వామి గుట్టను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో సందర్శించి గుట్ట ప్రాంగణంలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి, పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు మాట్లాడుతూ నేడు ప్లాస్టిక్ వాడకం మానవ జీవితంలో భాగంగా మారిపోయిందని, ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ ను విచ్చలవిడిగా వాడి ఎక్కడపడితే అక్కడ వదిలివేయడం వలన అది అనేక అనార్థాలకు దారితీస్తుందన్నారు. స్వామివారిని దర్శించుకునే భక్తులు ప్లాస్టిక్ కవర్లను గుట్ట ప్రాంగణంలో పడవేయరాదని సూచించారు. మానవ జీవితానికి హాని కల్గించే ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని, తప్పనిసరి పరిస్థితులలో ప్లాస్టిక్ ను వాడిన తరువాత ఎంపిక చేసిన ప్రదేశాలలో మాత్రమే పడవేసి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో



# అంగరంగ వైభవంగా..
# శ్రేయాస్ ఫ్యూచర్ సిటీ ప్రారంభం

**కలెక్టరేట్ సమీపంలో ప్రాజెక్టు, బ్రోచర్ల ఆవిష్కరణ**

**సినీ నటి మీనాక్షి చౌదరి సందడి**

**ఆకట్టుకున్న సింగర్ సునీత లైవ్ కాన్‌సెర్ట్**

**వేలాది మంది ప్రజలు, అభిమానులు హాజరు**




**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త**

ఖమ్మం ఉగాది పర్వదినాన కొత్త శోభను సంతరించుకుంది. తెలుగు ప్రజల గుండెల్లో శ్రేయస్ శ్రీనివాస్ చెరగని ముద్ర వేశారు. ఉగాది పండుగ సందర్భంగా ఖమ్మం నగరంలోని కొత్త కలెక్టరేట్ వద్ద 25 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన వెంచర్‌ను ప్రముఖ సినీ నటి మీనాక్షిచౌదరి వెంచర్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. గురువారం రాత్రి వెంచర్ అధినేత గండ్ర శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన వెంచర్ ప్రారంభ కార్యక్రమంలో ప్రముఖ సినీ గాయని సునీత సందడి చేశారు. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ తరహాలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరంలో శ్రేయాస్ ఫ్యూచర్ సిటీ డెవలపర్స్ సంస్థ కొత్తగా రియల్ ఎస్టేట్ వెంచర్ ప్రాజెక్టును గురువారం సాయంత్రం కన్నుల పండువగా జరిగిన సంబురాల మధ్య ప్రారంభించింది. ఖమ్మం కొత్త కలెక్టరేట్‌కు సమీపంలో ఉన్న వందనం రోడ్డులో శ్రేయాస్ సంస్థ 1 సిటీ అద్భుతంగా ఆవిష్కృతమైంది. తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండుగ సందర్భంగా శ్రేయాస్ ఫ్యూచర్ సిటీ(వన్ సిటీ) ప్రాజెక్టు, బ్రోచర్లను ఆవిష్కరించారు. కన్నుల పండువగా, అశేష జనవాహినితో పాటు ఖమ్మం



నగరంలోని వివిధ రంగాల ప్రముఖుల మధ్య వేడుకగా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటి మీనాక్షిచౌదరి సందడి చేశారు. ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ గండ్ర శ్రీనివాసరావు, ఇతర అతిధుల చేతుల మీదుగా బ్రోచర్‌లను ఆవిష్కరించి ఫ్యూచర్ సిటీ ప్రాధాన్యత వివరించారు. ఈ సందర్భంగా ప్రముఖ సింగర్ సునీత తన లైవ్ కాన్‌సెర్ట్‌తో సందడి చేసి అలరింపచేశారు. సుమారు 25 ఎకరాల విస్తీర్ణంలో డీటీసీపీ, రెరా లేఅవుట్ అనుమతులతో ఒక్కో ప్లాట్ 183 స్క్వేర్ యార్డ్స్‌కు తగ్గకుండా అంతకు మించి విస్తీర్ణంతో 300లకు పైగా ప్లాట్‌లు ఒకే చోట ఫ్యూచర్ వన్ సిటీ అద్భుతంగా అభివృద్ధి చెందనుంది. 60, 40, 30 ఫీట్ల సీసీ రోడ్ల సౌకర్యం, వన్ సిటీలో సెంట్రల్ క్లబ్ హౌజ్ అన్ని వసతులతో ఏర్పాటు కానుంది. ఖమ్మం కొత్త కలెక్టరేట్ సమీపంలోని బటర్‌ఫ్లై జంక్షన్‌కు ఆనుకుని ఈ ఫ్యూచర్ సిటీ ఆవిష్కృతం కానుండడంతో ఖమ్మం నగరంలో వైభవంగా జరిగితన ఈ వేడుకలో శ్రేయాస్ గ్రూప్ సంస్థ ప్రతినిధులు పాల్గొ న్నారు.



ప్రాజెక్టు, బ్రోచర్ ఆవిష్కరణల అనంతరం ఉగాది పండుగ సందర్భంగా శ్రేయాస్ సంస్థ ఆధ్వర్యంలో వివిధ రంగాల ప్రముఖులకు పురస్కా రాలు అందించి ఘనంగా శాలు వాలతో సత్కరించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, నగర ప్రముఖులు దొడ్డా రవి, రిటైర్డు ఏసీపీ గణేష్ , మార్కెట్ కమిటి చైర్మన్ యరగర్ల హనుమంతరావు, కూరపాటి వెంకటేశ్వర్లు, తాళ్ళూరి జైశంకర్, గండ్ర రమా, వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.



## ఒక్కొక్కరి దగ్గర రూ.50 వేల నుంచి రూ.5 లక్షల వరకు వసూళ్లు..!!

**54.13 లక్షలు కట్టి మోసపోయిన 38 మంది**

**బాధితులు టౌన్ ఏసీపీని కలసి ఫిర్యాదు..**

**ఖమ్మం క్రైం, ప్రభాతవార్త, మార్చి 19**

ఖమ్మం అర్బన్ పరిధిలోని వెలుగుమట్ల రెవెన్యూ ప్రాంతంలో ఉన్న భూదాన్ భూములు, ప్రభుత్వ భూముల అక్రమార్కుల చేతుల్లో మోసపోయిన బాధితులు గురువారం ఖమ్మం టౌన్ ఏసిపి కార్యాలయంలో ఏసీపీ రమణమూర్తి ని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ వారితో మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలోని ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ తో పాటుగా, వివిధ పోలీస్ స్టేషన్ల లో భూదాన్

భూములు పేరుతో మోసపోయిన బాధితులు నుంచి ఫిర్యాదులు అందినట్టు తెలిపారు. అక్రమార్కులు బాధితుల దగ్గర ఒక్కొక్కరి నుంచి రూ.50 వేల నుంచి రూ. 5 లక్షల వరకు వసూళ్లకు పాల్పడినట్టు, అలా 38 మందిని మోసం చేసి రూ. 54.13 లక్షలు వసూళ్ళు చేశారన్నారు. బాధితులందరూ " పోలబోయిన ముత్తయ్య" కు సంబధిత నగదును చెల్లించినట్టు ఆయన తెలిపారు. వారు నగదు చెల్లింపుల సమయంలో ముత్తయ్య ఇచ్చిన రసీదుల నకలను పోలీసు వారికి ఇచ్చి, అట్టి వ్యక్తి చేతిలో మోసపోయినట్టు దరఖాస్తు ఇచ్చినట్టు ఆయన తెలిపారు. అట్టి దరఖాస్తు విచారణలో భాగంగా పోలీసు వారు రసీదులను పరిశీలించగా అవి భూదాన్ వినోభాబవే వెల్ఫేర్ సొసైటీ పేరుతో, గీ.ది.ది.శి.। ( లీలి) పార్టీ , పి.అరవింద్ పేరుతో ప్రింట్ చేయబడి ఉన్నట్టు పేర్కొన్నారు. అయితే ఆ రసీదులు పోలబోయిన ముత్తయ్య దురుద్దేశం తో అమాయక ప్రజల ను మోసం చేయాలని భావించి అట్టి రసీదులు ఇచ్చినట్టు తేలిందని ఏసిపి తెలిపారు. కాగా ఇప్పటికే భూదాన్ కేసుల్లో ముద్దాయిగా ఉన్న పోలబోయిన ముత్తయ్య ను జ్యుడీషియల్ రిమాండ్ కు పంపినట్టు ఆయన పేర్కొన్నారు. ఇదిలా ఉండగా కేసు లోతైన విచారణ కోసం ముద్దాయిని ఖానాపురం పోలీస్ వారు ముద్దాయిని పోలీస్ కస్టడీ కి కోరినట్టు తెలిపారు. సదరు విచారణలో మరికొన్ని నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు.

## నూతన ఉత్సాహంతో, సరికొత్త లక్ష్యాల దిశగా అడుగులు వేద్దాం

**పరాభవ నామ సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో సరికొత్త ప్రభావాన్ని చూపాలి**

**షడ్రుచుల సమ్మేళనంలా జీవితంలోని కష్టసుఖాలను ధైర్యంగా స్వీకరించాలి**

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం, మార్చి 19 ప్రభాతవార్త:**

పరాభవ నామ సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో సరికొత్త ప్రభావాన్ని చూపిస్తూ, అందరి ఇళ్ల వెలుగులతో నిండాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకుని గురువారం ఆయన నియోజకవర్గ పరిధిలోని పలు దేవాలయాలను సందర్శించి, ప్రజలతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వసంత కాలం రాకతో ప్రకృతి ఎలాగైతే కొత్త చిగురు తొడుగుతుందో, ఈ నూతన సంవత్సరం కూడా ప్రజలందరి జీవితాల్లో సరికొత్త ఆశలను, ఆశయాలను చిగురింపజేయాలని ఆకాంక్షి ంచారు. షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడి మనకు జీవితంలోని సుఖదుఃఖాలను, లాభనష్టాలను సమానంగా స్వీకరించాలనే గొప్ప సందేశాన్ని ఇస్తుందని వివరించారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి, పచ్చని పంటలతో అన్నదాతల ఇళ్లు కళకళలాడాలని, రాష్ట్రం ఆర్థికంగా సుభిక్షంగా ఉండాలని. నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా, సామాజిక ఐక్యతను కాపాడుకుంటూ ముందుకు సాగడమే మన ప్రధాన లక్ష ్యం కావాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ ప్రజలందరికీ మరోసారి ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ, అందరి ఇళ్లలో ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు నిండాలని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే కూనంనేని పేర్కొన్నారు. అనంతరం భక్తులకు ప్రసాదపంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, కార్పొరేటర్లు, సర్పంచులు, ఉప సర్పంచులు, ఆలయకమిటీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణాకు పాల్పడితే శాఖాపరమైన చర్యలు తప్పవు

**వాహన తనిఖీల్లో పట్టుబడిన 105.54 కేజీల గంజాయి**

**విలువ సుమారు రూ 52 లక్షల 77 వేలు**

**రెండు కార్లు, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం**

**పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు**

**కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 19:**

ప్రభుత్వ నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేయడం నేరమని, ఇటువంటి చర్యలకు పాల్పడే వ్యక్తులపై శాఖాపరమైన చర్యలు తప్పవని కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ హెచ్చరించారు. జూలూరుపాడు పోలీస్ స్టేషన్ ను డీఎస్పీ గురువారం సందర్శించారు. ఇటీవల పోలీసులకు పట్టు బడిన గంజాయి వివరాలను విలేకరుల సమావేశంలో వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం మేరకు మార్చి 18వ తేదీ సాయంత్రం జూలూరుపాడు పోలీస్ స్టేషన్



పరిధిలో స్థానిక పోలీసులు, సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో అనుమానాస్పదంగా కనిపించిన టీఎస్ 11 ఈఆర్ 6312, టీఎస్ 07 జెవై 3959 నంబర్లు కలిగిన కార్లలో ముగ్గురు వ్యక్తులు వస్తుండగా వాహనాలను ఆపి పోలీసులు తనిఖీలు చేయడంతో 52 ప్యాకెట్లల్లో 105.54 క్వింటాల గంజాయి పట్టుబడినట్లు తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ 52 లక్షల 77 వేలు ఉంటుందని తెలిపారు. రెండు కార్లల్లో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా డొంకరాయి నుంచి నిషేధిత ఎండు గంజాయిని ప్యాకెట్ల రూపంలో భద్రాచలం, పాల్వంచ, కొత్తగూడెం, జూలూరుపాడు, ఖమ్మం, హైద్రాబాద్ మీదుగా షిర్డీకి తరలిస్తున్నట్లు తేలిందన్నారు. ఈ కేసులో నల్లగొండ జిల్లా మర్రిగూడెం మండలం ఎర్రగాళ్లపల్లి గ్రామానికి చెందిన శివాకర్ ప్రమోద్ కుమార్, నల్లగొండ జిల్లా దేవరకొండ ఖిల్లా



బజారుకు చెందిన బైరిశెట్టి భార్గవ్, రంగారెడ్డి జిల్లా వనస్థలిపురం బిఎన్ రెడ్డి నగర్ కు చెందిన అంధేకర్ శ్రీనివాస్ లను అదుపులోకి తీసుకున్నామని, నాలుగు సెల్ ఫోన్లను స్వాధీ నం చేసుకున్నట్లు తెలిపారు. మరో ముగ్గురు నిందితులు అభి, లక్ష్మణ్, షారుక్ పరారీలో ఉన్నారని తెలిపారు. ఇది ఇలా ఉండగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2025 జనవరి నెల నుంచి ఇప్పటి వరకు 6844 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారని, దీని విలువ రూ 34 కోట్ల 7 లక్షల రూపాయలు ఉంటుందని అన్నారు. అక్రమంగా కార్లలో తరలిస్తున్న గంజాయిని పట్టుకోవడంలో కృషి చేసిన కొత్తగూడెం సీసీఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, ఎస్సైలు ప్రవీణ్, రామారావు, జూలూరుపాడు ఎస్సై బాదావత్ రవి, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించినట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జూలూరుపాడు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మీ ్మ, ఎస్ఐ బాదావత్ రవి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా ఉగాది పండుగ వేడుకలు.

**శ్రీ పరాభవ నామ సంవత్సరానికి స్వాగతం పలికిన ప్రజలు.**

**ఆలయాలలో పంచాంగ పఠనం నిర్వహించిన వేద పండితులు.**

*ఏన్కూరు,మార్చి 19, ప్రభాతవార్త :*

ఉగాది పండుగ తెలుగువారు జరుపుకునే పెద్ద పండుగలలో ఒకటి..తెలుగు వారి కొత్త సంవత్సరం ఉగాది..ఆ రోజు నుంచి తెలుగు క్యాలెండర్ ప్రారంభ మవుతుంది.ఉగాది యుగాది అని కూడా అంటారు.యుగాది అంటే యుగా నికి మొదటి రోజు అని అర్థం..నూతనతెలుగు సంవత్సరం ఉగాది పండుగ. ఈ పర్వదినాన్ని ఏన్కూరు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో..ప్రజలు వై భవముగా ఉగాది పండుగ వేడుకలను జరుపుకున్నారు.శ్రీ పరాభవ నామ సం వత్సరానికి ప్రజలు స్వాగతం పలికారు.మహిళలు..వేకువ జామునే నిద్ర లేచి..ఇండ్లను శుభ్ర పరచుకొని తలంటు స్నానాలు ఆచరించి..నూతన దు స్తులు ధరించి ఇంటి ముందు..రంగవల్లు తీర్చిదిద్ది..నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.మామిడి తోరణాలతో..మామిడి ఆకులను కట్టుకొని ఇం డ్లలో స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.తెలుగు సాంప్రదాయా లు సంస్కృతిని ప్రతిబింబించే విధంగా ప్రతి గ్రామములో లోగిల్లు పచ్చని తో రణాలు..రంగవల్లులతో అలంకరించడం కనిపించింది.శ్రీ పరాభవ నామ సం వత్సరం కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ ఉగాది పండగ సందర్భంగా ప్రజ లు..భక్తులు..కుటుంబ సమేతంగా అందరూ మండల పరిధిలోని గార్లఒడ్డుగ్రా మంలోని శ్రీ లక్ష్మి ్మ నరసింహ స్వామి..రేపల్లెవాడ. .నాచారం గ్రామాల మధ్య వీ రభద్రుని స్వామి గుట్టపై వెలిసిన అద్భుత శ్రీవెంకటేశ్వర స్వామి..శ్రీపద్మావతి అమ్మవార్ల.. హిమాంనగర్ గ్రామంలోని శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి..ఏ న్కూరు గ్రామంలోని శ్రీ షిరిడి సాయిబాబా..శ్రీఅన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వ ర స్వామి..చెరువు బజారులోని దక్షి ణముఖ శ్రీభక్తాంజనేయ స్వామి..శ్రీ సీతా రామచం ద్రస్వామి..తూతక్కలింగన్నపేట..తిమ్మరావుపేట గ్రామాలలోని శ్రీ సీ తారామచంద్రస్వామి దేవాలయాలకు చేరుకొని స్వామివార్లకు ప్రత్యేక అభిషే కాలు..పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి ఆలయాల వద్ద సరదా గా గడిపారు.పల్లె వాకిళ్లలో తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ వాతావర ణము ఉట్టి పడింది.మొదటి తొలి సంవత్సరాది పండుగ సందర్భంగా ఈ ఏ డాదైనా కష్టాలు తొలగి..సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి వార్లను వేడుకొని మొక్కులు చెల్లించుకున్నారు.దీంతో అన్ని ఆలయా లు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయాన్నే గోవులను శుభ్రముగా కడిగి పసు పు..కుంకుమలతో అలంకరించి..ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రతి ఇంటా నూతన సంవత్సరం ఉత్సాహంగా కనిపించింది.ఇళ్లను..దుకాణాలను..దేవా లయా లను అందంగా తీర్చిదిద్దారు.మామిడి..వేప..కొబ్బరి తోరణాలతో..మా మిడి ఆకులతో..అందంగా అలంకరించారు. ప్రతి ఒక్కరూ ఉగాది పచ్చడితో పాటు పిండి వంటలు చేసుకున్నారు.షడ్రుచులతో కూడిన పచ్చడిని (బెల్లం.. చింత పండు..వేప పువ్వులు..పచ్చి మామిడి ముక్కలు..ఉప్పు..కారం)తయా రు చేసి పలువురికి పంపిణీ చేశారు.ఇంటిల్లాపాది సుఖసంతోషాలతో సందడి చేశారు.ఆలయాలలో భక్తులకు..గ్రామ పెద్దల సమక్షంలో వేద పండితులు శ్రీప రాభవ నామ సంవత్సర పంచాంగ శ్రావణం చదివి వినిపించారు. ఆదాయం.. వ్యయం..రాశులు..ఫలితాలు.. అవమానం.. రాజపూజ్యం.. తదితర అంశాల గురించి వారికి క్లుప్తంగా వివరించి తెలిపారు.నూతన శ్రీపరాభవ నామ సంవ త్సరములో తమ తమ జాతక వివరాలను పలువురు ఆసక్తిగా తెలుసుకు న్నారు.ఏ రాశుల వారికి ఎలాంటి ఫలితాలు అందుతాయో తెలియజేశారు.ఆలయాలలో భక్తులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు.



## ఆలయాల్లో ఉగాది వేడుకలు పంచాంగ శ్రవణ కార్యక్రమం

*కారేపల్లి మార్చ్ 19 ప్రభాతవార్త*

నూతన తెలుగు సంవత్సరాది పరాభవ నామ సంవత్సరం రోజున సింగరేణి మండల వ్యాప్తంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు పంచాంగ శ్రవణ కార్యక్రమాలు గురువారం నిర్వహించారు. ఆలయాలలో జలాభిషేకాలతో కడిగి మామిడి తోరణాలతో అలంకరించి విద్యుత్ దీపాల వెలుగులో తీర్చిదిద్దారు. మండల పరిధిలోని మాదారం రామాలయంలో ఆలయ పూజారి సురేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పంచాంగ శ్రవణం గ్రామస్తులకు చదివి వినిపించారు. ఈ సందర్భంగా పూజారి మాట్లాడుతూ గ్రామస్తులకు వారి పేర్ల ఆధారంగా రాశిఫలితాలను వివరించారు. పరాభవనామ సంవత్సరంలో కలుగబోయే శుభఫలితాలు, వ్యవసాయ పరిస్థితులు, ఆరోగ్య పరిరక్షణ, విద్యా అవకాశాలు, ఉపాధి అవకాశాలు వంటి వాటిపై సమగ్రంగా విశ్లేషణ చేశారు.శుభ ఉగాదిఈ సంవత్సరం పేరు ఖిపరాభవఖి పరాభవం అంటే ఓటమి, అపజయం గనక మనకి కొద్దిపాటి భయం కలగడం సహజమే! అన్నారు.ప్రభవాది 60 సంవత్సరాల్లో 40వ సంవత్సరమే ఈ ఖిపరాభవ నామ సంవత్సరంఖి. కొన్ని పేర్లలో ప్రతికూల స్వభావం ధ్వనిస్తుంటుంది. అలాంటి వాటిలో పరాభవం కూడా ఒకటి. అయితే, పేరును బట్టి అపజయం, అవమానం వంటివి కలుగుతాయనుకోవడం సరికాదు. అని తెలిపారు.జీవితం అంటేనే జయాపజయాలు, సుఖదుఃఖాల మేలి కలయిక. అని అన్నివేళలా అన్ని కార్యాల్లో విజయాలే వరించడం అసాధారణం కదా! అప్పుడప్పుడూ పరాభవం తప్పదని నిజానికి ఇది అవసరం కూడా. ఎప్పుడూ విజయాలే ఉంటే దాని అనుభూతి కొన్నాళ్లకు సన్నగిల్లుతుంది. తెలిపారు. పరాభవం తర్వాత వచ్చే విజయం రెట్టింపు ఆనందాన్ని ఇస్తుందన్నారు.మండల కేంద్రమైన కారేపల్లి లో గల శివాలయం పెద్దమ్మ తల్లి గుడి సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఉగాది పచ్చడి తీర్థ ప్రసాదాలు అందజేశారు



## ఆరికాయలపాడు గ్రామంలో సీపీఎం పార్టీ సానుభూతి పరుడు భద్రయ్య మృతి

*ఏన్కూరు,మార్చి 19, ప్రభాత వార్త :*

మండల పరిధిలోని ఆరికాయలపాడు గ్రామానికి చెందిన సీపీఎం పార్టీ సాను భూతి పరుడు ఉదారపు భద్రయ్య 85 సంవత్సరాలు గత 20 రోజులుగా అ నారోగ్యంతో బాధపడుతూ బుధవారం సాయంత్రం తన స్వగ్రామం అరికా యలపాడు గ్రామంలో మృతి చెందారు.మృతి వార్త తెలిసిన వెంటనే సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు..భద్రయ్య మృతదేహాన్ని సంద ర్శించి మృతదేహంపై సీపీఎం పార్టీ జెండాను కప్పి పూలమాలలు వేసి ఘనం గా నివాళులర్పించారు.ఈసందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. భద్రయ్య కుటుంబం మొదటి నుండి సీపీ ఎం పార్టీకి వెన్నుదన్నుగా ఉన్నదని ఆయన అన్నారు.ముగ్గురు కుమారులు పార్టీ సభ్యులుగా సానుభూతిపరు లుగా కొనసాగుతున్నారని భద్రయ్య మృతి సీపీఎం పార్టీకి..వారి కుటుంబా నికి తీరని లోటని ఆయన అన్నారు.మృతునికి ముగ్గురు కుమారులు..ఇద్ద రు కుమార్తెలు..పెద్ద కుమారుడు ఉదారపు నాగేశ్వరరావు సీపీఎం పార్టీ గ్రా మ శాఖ కార్యదర్శిగా..సీపీఎం పార్టీ నుండి గ్రామపంచాయతీ వార్డు మెంబర్ గా పనిచేశారని..రెండో కుమారుడు ఉదారపు వెంకటేశ్వర్లు..చిన్న కుమారు డు ఉదరపు నారాయణ..పార్టీ సభ్యులుగాసానుభూతి పరులుగా కొనసా గుతున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు భూక్య వీరభద్రం,సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తా ళ్లపల్లి కృష్ణ,గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోత్ బాలాజీ,సీపీఎం పార్టీ మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు,సిఐటియు మండల కార్య దర్శి ఏర్పుల రాములు,ఆరికాయలపాడు గ్రామపంచాయతీ మాజీ ఉప స ర్పంచ్ గుడ్ల వెంకటేశ్వరరావు,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఇటికాల లెనిన్,పార్టీ మండల కమిటీ సభ్యులు కూరపాటి నరసింహారావు,గ్రా మ శాఖ కార్యదర్శి ఎనగంటి వీరభద్రం,పార్టీ మండల నాయకులు పాపగంటి నాగారు జ న,గంజి నాగేశ్వరరావు,పొరల నాగేశ్వరరావు, దొంతబోయిన కృష్ణ,త దితరులు మృతదేహాన్ని సందర్శించి పూలు మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.



## లారీ డ్రైవర్లకు దుస్తుల పంపిణీ

*గరిడేపల్లి, మార్చి 19, ప్రభాతవార్త :*

పండుగ ఆనందం ప్రతి కష్టజీవికి చేరాలని డ్రైవర్లు సమాజానికి కీలకమైన వారని ఉపసర్పంచి జోగు అరవింద రెడ్డి అన్నారు. ఉగాది పండుగ



సందర్భంగా గురువారం మండలంలోని పోనుగోడు గ్రామంలో జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో లారీ డ్రైవర్లకు దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రింబవళ్లు శ్రమించి దేశ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడుతున్న డ్రైవర్లకు తమ వంతు సహాయం చేయడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.కార్యక్రమంలో బత్తిని అంజయ్య, ఎసి రెడ్డి, బక్కిరెడ్డి అనంత్, నాగయ్య, అనంతు నాగేంద్రబాబు, గాలి లక్ష్మారెడ్డి, బొద్దుల గురవయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఉగాది వేడుకలు బ్రహ్మం గారి గుడి వద్ద అన్నదానం

*హుజూర్ నగర్ టౌన్, మార్చి 19, ప్రభాత వార్త*

హుజూర్ నగర్ పట్టణంలోని లింగగిరి రోడ్ లో ఉన్న శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామిగుడి వద్ద శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా గురువారం ఆలయ కమిటీ చైర్మన్ రాగి రాజ శేఖర్



ఆధ్వర్యంలో కళ్యాణం, అన్న దాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల మున్సి పల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలుపొందిన కౌన్సిలర్లు 17 వార్డు బెల్లంకొండ సంధ్య అమర్ గౌడ్, 16 వార్డు చిట్టిపోతుల భద్ర మ్మ తో పాటు మాజీ వైస్ చైర్మన్ జక్కల నాగేశ్వరావులను ఆయన ఘనంగా సన్మానించారు. అలాగే దేవాలయంలో జరిగిన పూజా కార్యక్ర మాల్లో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, కౌన్సిలర్ వల్లపుదాసు కృష్ణ గౌడ్, నరసింహచారి, బీఆర్ఎస్ పార్టీ హుజూర్ నగర్ పట్టణ ప్రధాన కార్య దర్శి బెల్లంకొండ అమర్ గౌడ్, గోదూ రు బ్రహ్మ చారి, ఉపేంద్ర చారి, శ్రీని వాసచారి ఆలయ కమిటీ నిర్వాహ కులు పర్వతం సతీష్, నవీన్ తది తరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

*నేరేడుచర్ల మార్చి 19 ప్రభాతవార్త*

నేరేడుచర్ల లోని జాన్ పహాడ్ రోడ్ మసీదు లో రంజాన్ మాసం సందర్భంగా గురువారం సాయంత్రం మండల , పట్టణ బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఇచ్చారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు , మాజీ డిసిసిబిడైరెక్టర్ కౌన్సిలర్ దొండపాటి అప్పిరెడ్డి , మాజీ ఎంపీపీ సీనియర్ చెన్నబోయిన సైదులు , మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, ఇంజమూరీ యశోద రాములు,కౌన్సిలర్లు గూగులోతు రవీందర్ నాయక్, వాస జ్యోతి శేఖర్, వస్కుల సుదర్శన్,వెంకన్న గౌడ్, పాల్వాయి కృష్ణమూర్తి,రాపోలు నవీన్, మైనార్టీ నాయకులు హుస్సేన్,కుమార్,నందిపాటి గురవయ్య , భరత్, లకుమల్ల నాగరాజు, నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

